పోలీసు కమిషనరేట్‌లో గణతంత్ర దినోత్సవం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని పోలీ సు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఎగు రవేశారు. జాతీయ గీతం ఆలంపించిన అనంతరం పోలీసదు నుండి గౌరవ వందనం స్వీకరించారు. సేవా, ఉత్కృష్ట పతకాలను పోలీసు కమిషనర్ సిబ్బందికి అందచేశారు. ఈ కార్యక్రమంలో డి సిపిలు దాసరి మురళీధర్, అబ్దుల్ బారీ, ట్రైనీ ఐపిఎస్ శభం నాగ్, అదనపు డిసిపిలు రాగ్యానాయక్, సంజీవ్‌తోపాటు ఏసీపీలు, ఇన్స్‌పెక్టర్లు, ఆర్‌ఐలు, ఎస్సైలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
వరంగల్
1
శనివారం | జనవరి 27, 2024 | www.navatelangana.com

గణతంత్ర దినోత్సవం ఘనమైనది : అదనపు కలెక్టర్

నవతెలంగాణ వరంగల్



భారతదేశ చరిత్రలోనే గణతంత్ర దినోత్సవం రోజు చాలా ఘన మైనదని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే అన్నారు. స్వాతం త్ర్య సమరయోధుల స్ఫూర్తితో దేశాభివృద్ధిలో ప్రజలంద రూ భాగస్వాములు కావాలని అదనపు కలెక్టర్ తెలి పారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువా రం కలెక్టర్ కార్యాలయఆవరణలో జరిగిన గణ తంత్ర దినోత్సవ వేడుకల్లో ఆమె పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ల చిత్రపటాలకు పూలమాలవేసి జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ మహ నీయు ల పోరాట ఫలితంగా సాధించుకున్న స్వతంత్ర భారతదే శంలో ప్రజలే పాలకులుగా రాజ్యాంగ బద్ధంగా గణతంత్ర రాజ్యంగా ఏర్పడ్డ రోజని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వాసు చంద్ర, ఎఓ శ్రీకాంత్, సూపరిండెంట్ విశ్వ నారాయణలు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలను స్మరించుకుందాం

- సోలార్ రూఫ్ టాప్‌ను ప్రోత్సహించాలి
- ఎన్పీడీసీఎల్ సీఎండి వరుణ్‌రెడ్డి



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాజ్యాంగ విలువలను స్మరించుకుందామని, ఎన్పీడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి ఉద్యోగులకు పిలుపునిచ్చారు. శుక్రవారం హన్మకొండలోని ఎన్పీడిసిఎల్ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవం జాతీయపతాకాన్ని సీఎండీ ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోలార్ రూఫ్ టాప్‌ను ప్రోత్సహించాలన్నారు. 2023-24లో 1,445 సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్లను నెలకొల్పామని, సామర్థ్యాన్ని 12,435 కిలోవాట్లన్నారు. 36 ఎలక్ట్రానిక్ వెహికిల్ ఛార్జింగ్ స్టేషన్లను మంజూరు చేశామన్నారు. 3.07 లక్షల ఎస్సీ వినియోగదారులకు 101 యూనిట్లలోపు విద్యుత్ సరఫరాను ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఎస్టీవినియోగదారులకు 2.96 లక్షల మందికి 101 యూనిట్లకు దిగువన ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. మొత్తంగా ఎస్సీ,ఎస్టీ వినియోగదారులకు రూ.446.19 కోట్లు చేస్తున్నామన్నారు. గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ఉద్యోగులకు తెలిపారు. 66 లక్షలమంది వినియోగదారులకు మరింత మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందించే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అందరూ కలిసికట్టుగా పని చేసి నిర్దేశించిన లక్ష్యాలనుపూర్తిచేయాలన్నారు.ఎన్పీడిసిఎల్‌కు 2022-23లో డిస్కమ్ వినియోగదారుల రేటింగ్స్‌లో 'ఏ' గ్రేట్ సాధించామన్నారు. వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలను అందించి నందుకు ప్రతి విద్యుత్ ఉద్యోగికి అభినందనలు తెలిపారు. మెరుగైన సేవలందించిన 44 మంది ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బి.వెంకటేశ్వర్‌రావు, గణపతి, సంధ్యారాణి, మోహన్‌రెడ్డి, వి.తిరుపతి, ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.జనార్ధన్, సిజిఎంలు టి.సదర్‌లాల్, బి.అశోక్, బికంసింగ్, జాయింట్ సెక్రటరీ కె.రమేష్, కంపెనీ కార్యదర్శి కె.వెంకటేశం, ఎస్ఇ అంకూస్ పాల్గొన్నారు.

రూ.950 కోట్లతో స్మార్ట్ సిటీ పనులు : కలెక్టర్ సిక్తాపట్నాయక్



- రూ.250 కోట్లతో నాలాల విస్తరణ



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

స్మార్ట్ సిటీ పథకం కింద రూ.950 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నామని, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రూ.250 కోట్లతో నాలాల విస్తరణ, రిటైనింగ్ వాల్స్ నిర్మాణాన్ని చేపట్టనున్నామని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు. శుక్రవారం హన్మకొండ పరేడ్ గ్రౌండ్‌లో 75వ గణతంత్ర దినోత్సవంలో భాగంగా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ 'కుడా' ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.30 కోట్లతో భద్రకాళిదేవాలయంలో మాడవీధుల నిర్మాణం, రూ.74.50కోట్లతో వరంగల్ బస్టాండ్ నిర్మాణం, రూ.50 కోట్లతో నాయకుడు పెట్రోల్ బంకు నుండి ఎనుమాముల మార్కెట్ వరకు ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం, ఉనికిచర్ల వద్ద 135 ఎకరాల్లో మోడల్ లే అవుట్ అభివృద్ధి నిర్మాణాలకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. హన్మకొండ జిల్లాలో మహాలక్ష్మీ పథకం ద్వారా 43 లక్షల 39 వేల 704 మంది మహిళలు జీరోటికెట్ ద్వారా ఉచితంగా ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించారన్నారు. 'ప్రజాపాలన'లో భాగంగా 2 లక్షల 50 వేల 367 దరఖాస్తులు వచ్చాయని, వీటిని ఆన్‌లైన్ చేయడం జరిగిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైన వారందరికీ రూ.10లక్షల ఆర్థిక సాయం జిల్లాలో 5 ప్రభుత్వ ఆసుపత్రులు, 37 ప్రైవేటు ఆసుపత్రులలో ఈ పథకం విజయవంతంగా కొనసాగుతుందన్నారు.

11వేల 416 వ్యాధిగ్రస్తులకు రూ.24.11 కోట్ల ఖర్చుతో నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో శస్త్ర చికిత్సలు జరిగాయన్నారు. రైతు భరోసా ద్వారా ప్రతి పంట కాలానికి ఎకరాకు రూ.5 వేల చొప్పున పంట పెట్టుబడిగా ఈ యాసంగిలో ఇప్పటి వరకు 97 వేల 257 మంది రైతులకు రూ.45.40 కోట్ల పెట్టుబడిని రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. వానాకాలానికి సంబంధించి 152 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 77 వేల 380 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 16 వేల 834 మంది రైతుల నుండి కొనుగోలు చేశామన్నారు. రూ.159 కోట్లను రైతులకు ఆన్‌లైన్ ద్వారా చెల్లించామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 5800 ఎకరాల్లో పామాయిల్ తోటలు పెంచాలని నిర్ణయించగా, 406 మంది రైతులకు 1,298 ఎకరాల్లో ఉద్యానవన సాగుకు అనుమతులు మంజూరు చేశామన్నారు. స్త్రీనిధి పథకం ద్వారా ఇప్పటి వరకు 1,271 మహిళా స్వయం సహాయక సంఘాలలోని 3,096 సభ్యులకు ఇప్పటి వరకు రూ.26.49 కోట్ల రుణసహాయం అందించడం జరిగిందన్నారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను కలెక్టర్ సన్మానించారు. తొలుత పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసుల పరేడ్ సభికులను ఆకర్షించింది. విద్యార్థినీ, విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, అడిషనల్ కలెక్టర్‌లు మహేందర్‌జీ, రాధికా గుప్తా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డిసిపి దాసరి మురళీధర్, డీసీపీ సెంట్రల్ జోన్ ఎంఎ.బారి, ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్, అదనపు డిసిపిలు రాగ్యానాయక్, సంజీవ్, ఏసిపిలు, ఇన్స్‌పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

జీడబ్ల్యుఎంసీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జెండా ఆవిష్కరించిన కమిషనర్ షేక్‌రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

75 వ గణతంత్ర వేడుకలను పురస్క రించుకొని జీడబ్ల్యుఎంసీ ప్రధాన కార్యాలయం లో కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంపట్టుదలతో కృషి చేస్తున్నదని, ప్రజాపాలన- అభయ హస్తం 6గ్యారెంటీల పథకం దరఖాస్తు స్వీకరణ డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లలో ప్రజా పాలన - అభయ హస్తం వార్డు సభలు నిర్వహించి 66 అధికారబృందాల ద్వారా 6గ్యారంటీలకు సంబంధించిన 2లక్షల 10 వేల 35 దరఖాస్తులను స్వీకరించి వాటిని కంప్యూటరీకరించడంజరిగిందన్నారు. జీడబ్ల్యుఎంసీ వరుసగా నాలుగుసార్లు2020,2021,2022, 2023 ఏడాదిలో ఓడీఎఫ్‌లో చోటు దక్కడంతో వరంగల్ గ్రేటర్ కార్పొరేషన్ హ్యాట్రిక్ ను దాటి ఘన త సాధించిన అతి కొద్ది నగరాల్లో చోటు దక్కిందని నగర పారిశుధ్యనిర్వహణలో విశిష్టసేవలు అందిస్తున్న సిబ్బందిని గుర్తించి గౌరవిం చాలని కమీషనర్ ఆదేశించిన నేపథ్యంలో 85 మంది పిహెచ్ వర్కర్‌లకు ప్రశంసా పత్రాలు అందజేశామన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తమ సేవలందించిన ఉన్నతాధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు కమీషనర్ అందించన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన అధికారులు,సిబ్బందికి కమీషనర్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం జరిగిందని, క్రికెట్ పోటీలో విజేతగా నిలిచిన శానిటేషన్ టీమ్,రన్నర్ గా నిలిచిన హార్టికల్చర్ జట్లకుకమీషనర్ ట్రోఫీలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప మేయర్ రిజ్వానా షమీం మసూద్,అదనపు కమిషనర్ అనిశుర్‌రషీద్ పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా గణతంత్ర వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరిం చుకుని వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ఖుష్ మహల్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పీ. ప్రావీణ్య జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధశాఖల ద్వారా జిల్లాలో అమ లవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సా ధించిన ప్రగతి గురించి వివరించారు. ఈ సంద ర్భంగా ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికా రులు ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థలకు జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీవాకడే, డీసీపీ రవీందర్‌లతో కలిసి ప్రశంసపత్రాలను అందజే శారు. అనంతరం జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై పలు శాఖల ద్వారా ఏర్పాటుచేసిన ప్రదర్శనశాలలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబరీష్ కిషోర్‌ఝా, జిడబ్ల్యుఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా, అడిషనల్ కలెక్టర్ అశ్వినితానాజీ వాకడేలతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సీ హెచ్ఎస్ కరీంబాద్ పాఠశాల, జెడ్ఎంఎస్ వరంగల్ పాఠశాల, కేజీబీవీ గీసుగొండ, కేజీబీవీ చెన్నైరావుపేట్, టీఎస్ ఎంఎస్‌వంచనగిరి, గీసు కొండ పాఠ శాలల విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి నృత్యాలు, పాటలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారికి కూడా ప్రశంస పత్రాలు అందశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ను మరిచిన బల్దియా అధికారులు

నవతెలంగాణ-వరంగల్



దేశంలో గణతంత్ర దినోత్సవం రోజు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్‌ని ప్రతి ఒక్కరూ స్మరించుకుంటారు. కానీ వరంగల్ మహా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం అవరణంలో ఉన్న డాక్టర్ బీ.ఆర్‌అంబేద్కర్ విగ్రహంకు బల్దియా అధికారులు కనీసం పూలమాల వేయకపోవడం వల్ల బల్దియా అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు నుండి విమర్శలు రేకేత్తున్నాయి. గతంలో అప్పటి మేయర్ గుండ ప్రకాష్, అప్పటి కార్పొరేటర్లు ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని బల్దియా కార్యాలయం ఎదుట డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని తీర్మానం చేసి నిలువెత్తు విగ్రహము ఏర్పాటు చేస్తే కనీసం బల్దియా అధికారులు మాత్రం గణతంత్ర దినోత్సవం రోజున అంబేద్కర్ విగ్రహం వైపు కనీసం కన్నెత్తి చూడలేదని పలువురు చర్చించుకుంటున్నారు. గణతంత్రం దినోత్సవం రోజు ప్రజా ప్రతినిధుల వలే అభివృద్ధి చేశామని ప్రసంగాలు చెప్పడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

బల్దియా కార్యాల యంలో అగ్రవర్గాల అధికారుల పెత్తనమే నడుస్తుందని బడుగు బలహీనవర్గాల అధికారులను ఇప్పటికి అణచివేస్తున్నారని పలువురు గుసగుసలాడుకుం టున్నారు.

దేశవ్యాప్త పాదయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపడుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా కార్యదర్శి, నంది అవార్డు గ్రహీత దామెర కృష్ణ పిలుపునిచ్చారు. ఈమేరకు శుక్రవారం కాశిబుగ్గలో పాద యాత్ర కరపత్రాన్ని దామెర కష్ణ ఆవిష్కరించారు. గాంధీ వర్ధంతి సందర్భంగా జనవరి 30న ఢిల్లీలో ఈ యాత్ర ముగిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గన్నారపు రమేష్, మున్ని, జన్నురాజు, కుంట శాంతి పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితమే సంబురాలు

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలితమే ప్రతి యేటా గణతంత్ర సంబురాలు సాగుతున్నాయని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.శుక్రవారం డివిజన్ వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆర్డీవో కృష్ణవేణి త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించగా తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ విశ్వప్రసాద్, మున్సిపల్ కార్యాలయం ఎదుట కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఏసీపీ కార్యాలయం ఎదుట ఏసీపీ పీ.తిరుమల్, పోలీసు స్టేషన్ ఎదుట సీఐ సీ.రవి కుమార్ జాతీయ జెండా ఎగరవేశారు. జిల్లా ఆసుప్రతి ఎదుట సూపరెండెంట్ డాక్టర్ పీ.గోపాల్, మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట ఉన్నత శ్రేణీ కార్యదర్శి ప్రసాదరావు, వివిధ ఇంజనీరు కార్యాలయాల ఎదుట ఎస్ఈ, ఈఈ, డీఈలు జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీవో శ్రీనివాసరావు, వివిధ గ్రామ పంచాయతీల ఎదుట సర్పంచ్‌లు, పాఠశాలలు, గురుకులాలు, కళాశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్ ముప్వెన్నెల జెండాను ఎగరవేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల ఎదుట ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి అమరులైన సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ తక్కెళ్లపెల్లి రవీందర్‌రావు, పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, నాయకులు ఓర్సు తిరుపతి, బత్తిని రాజేందర్, ఆడెపు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

28న 'రెండు ప్రేమల వాన' పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-నర్సంపేట

ఈ నెల 28న ప్రముఖ కవి కేతి రెడ్డి యాకూబ్ రెడ్డి రచించిన 'రెండు ప్రేమల వాన' కవిత సంపుటి ఆవిష్కరణ చేయనున్నారు. అనేక సామాజిక అంశాలు, ప్రజా సమస్యలపై కేతిరెడ్డి యాకూబ్‌రెడ్డి తన కవితలతో ఆలోచింపజేశారు. ఆయన రచించిన రెండోవకవితాసంపుటి 'రెండుప్రే మలవాన' పుస్తకావిష్కరణ పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో నిర్వహించను న్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయితలు, కవులు, దర్భశయనం శ్రీనివా సాచార్య, శ్రీరంగస్వామి, శిలాలోతి, కాసుల రవి కుమార్, బండారి రాజ్‌కుమార్, తండ హరిష్‌గౌడ్, బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ రెడ్డి, సిద్ధార్థ విద్యా సంస్థల అధిపతి కంది గోపాల్ రెడ్డి, డాక్టర్ వీఎం.జయుడు హాజరు కానున్నట్లు నిర్వాహుకులు తెలిపారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని చింత నెక్కొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ పల్లెపాటి రామచందర్ రావు తండ్రి పల్లెపాటి మాధవ రావు గురువారం మృతిచెందగా శుక్రవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ వర్ధన్నపేట నియోజకవర్గం ఎల్‌డిఎం కో-ఆర్డినేటర్, ఏఐసీసీ సభ్యు లు కుందూరు వెంకట్‌రెడ్డి మాధవరావు మృత దేహానికి నివాళులుఅర్పించి తమ ప్రగాఢసానుభూతి తెలిపారు.అనంతరం మతుని కుటుం బ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రతన్ రావు, వెంకటేశ్వర్లు, తొర్రిపద్మ, బీలు నాయక్, వంగాల రవీందర్, వీరరాపు యాకుబ్‌రెడ్డి,దోనికే కొమురయ్య, చల్ల వెంకన్న, వెంకన్న, దుర్గ య్యా, మట్టపెల్లి రాజు, ఓరుగంటి శ్రీనివాస్, పల్లెపాటి గురువా రావు, చెవులపెల్లి చలపతి రావు,నాగినేని సుదర్శన్‌రావు, రవి, పల్లెపాటి శ్రీనివాసరావు, దబ్బేట నర్సయ్యా గుగులోత్ కిషన్ నాయక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని తమ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపీటీసీ బోట్ల మ హేంద్ర, వడ్లకొండ ఎంపీటీసీ రేవతి, సోమారం ఎంపీటీసీ సరోజన, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అనిల్‌రావు, నాయకులు భాస్కర్ నాయక్, కంది కట్ల అనిల్, దిలీప్, ప్రశాంత్, బొట్ల వీరస్వామి, చిరుకొండ వెంకన్న, సునీల్‌రావు, గంగాధర్‌రావు, సావిత్రి, పోకల శంకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో మోటర్‌సైకిల్ ర్యాలీ

- ఫిబ్రవరి 16న కార్మికుల సమ్మె జయప్రదం చేయాలని పిలుపు



నవతెలంగాణ-మట్టెవాడ

కేంద్రలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేటు, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతి ఘటనకు పూను కోవాలని, ఫిబ్రవరి 16 దేశవ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్స్ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి ఎంజీఎం సెంటర్ వరకు 200 మోటార్ సైకిల్ ల తో ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు.ఈ ర్యాలీకి సిఐటియు జిల్లాకార్యదర్శి ముక్కెర రామస్వామి, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి గన్నారపు రమేష్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు పుల్ల రమేష్, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి నర్ర ప్రతాప్ నాయకత్వన నిర్వహించిన ఈ ర్యాలీనీ ఉద్దేశించి ఆల్ ట్రేడ్ యూనియన్స్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చి పది సంవత్సరాలు పూర్తయినా కార్మిక వర్గ, రైతాంగ ప్రజల సమస్యలను పరిష్కరించలేదనీ మండిపడ్డారు. భారత్ వెలిగి పోతుందని అచ్చా దిన్ ఆయేగా, ఆత్మ నిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి కార్మిక వర్గానికి మోసపూరిత నినాదాలు ఇవ్వడం తప్ప కార్మిక వర్గానికి ఒరుగా పెట్టింది ఏమీ లేదా అని అన్నారు. బీజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీనిచ్చారనీ నేడు భారతదేశవ్యాప్తంగా ఉద్యోగ కల్పన గోరంగా పడిపోయిందనీ అన్నారు. నిరుద్యోగము రోజురోజుకు గరిష్ట సాయికి చేరిపోయిందని ప్రభుత్వాన్ని ఏద్దేవ చేశారు. ఈ పదేళ్ల కాలంలో కార్మిక వర్గానికి నిజవేతనాలు 20శాతం తగ్గిపోయినటువంటి పరిస్థితి ఏర్పడిందనీ, ప్రాణ త్యాగం చేసి పోరాడి సాధించుకున్నటువంటి 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులను తెచ్చిందని కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికి సమ్మె హక్కును కలరాస్తూ, ఈఎస్ఐ, పిఎఫ్, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తుందనీ అన్నారు.

8 పని దినాలను తిరిగి 12 గంటలు పని విధానం అమలు చేస్తూ కార్మిక వర్గానికి మరింత శ్రమదోపి డి గురు చేసే విధంగా ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా కనీస వేతనము నెలకు రూ.26 వేల రూపాయలు నిర్ణయించేందుకు బిజెపి ప్రభుత్వం అంగీకరించడం లేదనీ కోట్లాదిమంది కార్మికులకు వర్తించే ఈపిఎం పెన్షన్ నెలకు పదివేలకు పెంపును సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్స్ (ఓ పి ఎస్) ను పునరుద్ధరణ వ్యతిరేకి స్తున్నది అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కుళ్ల గుత్తగా పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు దార దత్తం చేస్తూ కార్మిక చట్టాలను యాజమాన్లకు అనుకూలంగా తిరగ తోడుతూ కార్మిక వర్గం పొట్టలు కొట్టేవిధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు.

ఈ పదేళ్ల కాలంలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్నింటిస్తూ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్య మానవులకు అందుబాటులో లేకుండా చేసిందని అన్నారు. రామాలయం పేరుతోనే ప్రజల మధ్యన, కార్మికుల మధ్యన, మతవిద్వేషాలు రెచ్చగొడుతూ అక్షింతల పేరుతోనే ప్రజల మూడును మళ్లించి ప్రజా పోరాటాలు చేయకుండా మళ్లీ ఎన్నికలలో గెలవాలని బిజెపి, నరేంద్ర మోడీ ప్రయత్నం చేస్తున్నరాన్నరు.

ఈ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున దేశవ్యాప్త కార్మిక వర్గం రైతాంగం పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఆరెల్లి కృష్ణ, ఎండి,కాసిం, జ్ఞానేంద్రరావు, నున్న అప్పారావు, సుంచు జగదీశ్వర్, గున్నాల ప్రభాకర్, ఉపేందర్, దామెర కృష్ణ, ప్రకాష్, పాశం రవి, మాలి ప్రభాకర్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని రైతు సంఘాల ఆధ్వర్యంలో కిసాన్ వాహన ర్యాలీ

నవతెలంగాణ-మట్టెవాడ

కేంద్ర బిజెపి పాలకుల రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఎస్‌కేఎం ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్ రైల్వే స్టేషన్ రోడ్ నుండి పోచం మైదాన్ సెంటర్ వరకు ద్విచక్ర వాహనాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగిన సభలో సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ గోనె కుమారస్వామి, జిల్లా కన్వీనర్లు ఈసంపల్లి బాబు, వీరగోని శంకరయ్య, కుసుంబ బాబూరావు, రాచర్ల బాలరాజు సోమిడి శ్రీనివాస్, భూక్య సమ్మయ్య, ఈర్ల పైడి, చిర్ర సూరి లు మాట్లాడుతూ కేంద్ర పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను మార్చుకోకపోతే రానున్న లోక్ సభ ఎన్నికలలో ఓడించాలని పిలుపునిచ్చారు.

డాక్టర్ నరసింహస్వామికి ఉత్తమ డాక్టర్ అవార్డు

నవతెలంగాణ-వర్ధన్నపేట



ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెంట్ వైద్యులు నరసింహస్వామి సేవలకు గాను ప్రభుత్వం అందించింది. 75 రిపబ్లిక్ డే వేడుకలను పురస్కరించుకొని ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులను అందించింది. శుక్రవారం కిలా వరంగల్ లో నిర్వహించిన 75వ రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఉత్తమ డాక్టర్అవార్డు అందజేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ నరసింహస్వామితో పాటు స్టాఫ్ నర్స్ విభాగం నుండి నర్స్ సూపరెండెంట్ ఫ్లోరెన్స్ పద్మశ్రీకి, పారామెడికల్ విభాగం నుండి నాగరాణి ఎఫ్ఎంఓ కు అవార్డులు అందజేసినట్లు ఆస్పత్రి సూపరెండెంట్ నరసింహ స్వామి తెలిపారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని వర్ధన్నపేట ఆసుపత్రికి ముగ్గురికి ఉత్తమ సేవలను గుర్తించి అవార్డులు అందజేయడం సంతోషంగా ఉందన్నారు.

రాజ్యాంగం ద్వారానే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాం

- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం

నవతెలంగాణ-హన్మకొండ



హనుమకొండలోని బాలసముద్రంలో గల బీఆర్ఎస్ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హనుమకొండ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఎంతో మంది అభాగ్యులకు ఒక రక్షణ కవచంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, మాజీ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ల నాయకులు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు కార్మిక కోడ్‌లు, రైతు నల్లచట్టాలను రద్దు చేయాలి





నవతెలంగాణ-సుబేదారి

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ట్రాక్టర్,ద్విచక్ర వాహనాల ర్యాలీ కేంద్రంలోని బీజేపీ ప్ర భుత్వం అవలంబిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ నుండి కలెక్టరేట్ వరకు ట్రాక్టర్ ద్విచక్ర వాహనాల ర్యాలీ సీఐటీయూ, ఏఐకేఎస్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. బీజేపీ ప్రభుత్వ విధానాలు నశించాలి, కార్మిక కోడ్ లను రద్దు చేయాలి, వ్యవసాయ కూలీలకు 200 పని దినాలు కల్పించాలి అంటూ దారి పొడుగున పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ ముందు ధర్నా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది.

ఈ ధర్నాలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. చుక్కయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాములు మాట్లాడుతూ పదేళ్ల బీజేపీ పరిపాలనలో దేశం అభివృద్ధిలో వెనుకబడిందని అన్నారు. బీజేపీ పాలనలో రైతాంగం కార్మిక వర్గం ప్రజాసమస్యలను పరిష్కరించలేదని భారత్ వెలిగిపోతుందని అచ్చాదిన్ ఆయేగా మేకిన్ ఇండియా ఆత్మ నిర్భర భారత్ అంటూ మోసపూరిత వాగ్దానాలు ఇచ్చినా ప్రజలకు ఏమి ఒరగలేదని విమర్శించారు ప్రభుత్వ రంగ సంస్థలు సహజవనరులు కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ల పరం చేస్తున్నదని వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100శాతం వాటాలు తెగనమ్ముతున్నదని నేషనల్ మానిటైజేషన్ పైపులైట్ పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రైవేటీకరిస్తుందని వారు తీవ్రంగా విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకికవాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజ్య స్థాపనలక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఎజెండాను ముందుకు తీసుకు వెళుతుందని నిరుద్యోగం ధరల పెరుగుదల పేదరికం ఆకలి మొదలైన కీలక అంశాలను ప్రజల దృష్టి నుండి మరల్చడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మతతత్వ శక్తులుఅయోధ్య రామ మందిరం పేరుతో ప్రజల దృష్టిని మళ్లిస్తుందన్నారు. రాజ్యాంగానికి లౌకిక విలువలకు తిలోదకాలు ఇచ్చారని దుయ్యబట్టారు. కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రజలు కార్మిక వర్గం ఐక్యంగా ప్రతిఘటించాలని మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటించి ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బొట్ల చక్రపాణి, గొడుగు వెంకట్, వీరన్న, కే.లింగయ్య, ఏఐకేఎఫ్ జిల్లా కార్యదర్శి హంసారెడ్డి, వేల్పుల సారంగపాణి, పుల్ల అశోక్, పెండ్యాల రవి, రాఘవులు పద్మలతోపాటు పెద్దఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు సీపీఎం నాయకుల ఆశ్రయం



నవతెలంగాణ-హన్మకొండ

తల్లి, తండ్రిలేని ఇద్దరు పిల్లలకు సీపీఎం జిల్లా నాయకులు ఆశ్రయం కల్పించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం హనుమకొండ సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో తల్లిదండ్రులు లేని సాగర్, ప్రేమలత అనే ఇద్దరు పిల్లలను సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్లా చక్రపాణి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డిలు అక్కున చేర్చుకుని ఆశ్రయం కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 2009లో కరీంనగర్ జిల్లా మంచిర్యాల నుండి తమ తల్లిదండ్రులు నీలయ్య,లక్ష్మి లు బతుకుదెరు వురీత్యా వరంగల్ జిల్లాకి వచ్చారని అప్పుడు సీపీఎం హనుమకొండ సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే నగర్ భూ పోరాటంలో వీరి తల్లిదండ్రులు పాల్గొన్నారని తెలిపారు. అప్పుడే వీరికి ఈ పిల్లలు జన్మించారని అనంతరం వారు ఇక్కడ పని లేకపోవడంతో కరోనా సమయంలో బతుకుదెరువు లేక గత కొంతకాలంగా హైదరాబాద్‌కు వెళ్లి అక్కడ కాలం గడిపారన్నారు. విధి వక్రీకరించి వీరి తల్లిదండ్రులు కరోనా సమయంలో కన్నుమూశారని తల్లిదండ్రులను కోల్పోయిన ఈ పిల్లలు అనాథలుగా మారిపోయారని నాటి పరిచయాలని దృష్టిలో పెట్టుకొని వారిని గుర్తించి తమ పార్టీ గుడిసెవాసులను కుటుంబ సభ్యులుగా భావించి ఆశ్రయం కల్పించామని తెలిపారు. ఎవరూ లేరని భావించిన పిల్లలకు ఎర్రజెండా పార్టీ అండగా ఉంటుందని ప్రకటించారు. వీరిద్దరికీ విద్యాబుద్ధులు నేర్పించి సమాజంలో ప్రయోజకులుగా తీర్చిదిద్ది వారికి ఉండడానికి గూడు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సమాజంలో రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా తల్లిదండ్రులు కోల్పోయిన అనాథలుగా మిగిలిన పిల్లలు, వృద్ధులకు అండగా దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. 74 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇలాంటి తల్లిదండ్రులు లేని పిల్లలు ఉండడం చాలా బాధాకరమని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య, జి.ప్రభాకర్‌రెడ్డి, టీ.ఉప్పలయ్య, హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్, జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, మండల కమిటీ సభ్యులు ఆలకుంట యాకయ్య, కంచర్ల కుమారస్వామి, దూడపాక రాజేందర్, చెరుపెల్లి కుమారస్వామి, ఆలకుంట మల్లయ్య కొయ్యడ పూలమ్మ, మేకల రమ్య తదితరులు వారి సానుభూతిని వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో ఈ పిల్లలకు అండదండలుగా ఉంటామని హామీ ఇచ్చారు.

రాజ్యాంగాన్ని రక్షించడానికి ఉద్యమించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దేశంలోని బిజెపి ప్రభుత్వం భారత రా జ్యాంగంలో పొందుపరిచిన హక్కులను విస్మరిస్తుందని వాటి అమలు కోసం ఉద్యమించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి పిలుపునిచ్చారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఇండియా కూటమి యూత్ ఆధ్వర్యంలో హనుమకొండ చౌరస్తాలోని జాతీయ జెండాను ఆమ్ ఆద్మీ పార్టీ యువ నేత శిరుప కిరణ్ గుప్తా ఎగరవేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని బిజెపి మార్చాలని చూస్తుందని, రాజ్యాంగంలో పొందపరిచిన హక్కులను అమలు చేయకుండా వాటిని తొలగించే ప్రయత్నం చేస్తుందని, మనుధర్మ సిద్ధాంతాన్ని పాటిస్తూ, అసమానతలును పెంచి పోషిస్తుందని, సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం రాజ్యాంగంలో పొందపరిసిన రిజర్వేషన్లను అమలు చేయకుండా ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలను పెంచి పోషిస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను మూసి వేయడం వల్ల రిజర్వేషన్లను తీసివేసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.

ప్రజల మధ్య వైశ్యామ్యాలను సష్టిస్తూ మతం పేరుతో ఉద్రిక్తలను రెచ్చగొడుతుందని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం, దేశ అభివద్ధిని మర్చిపోయిందని అన్నారు. బిజెపిని ఓడిస్తేనే యువతకు ఉద్యోగాలు వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, యూత్ కాంగ్రెస్ నాయకుడు దాట్ల రాజు, యువజన సంఘ నాయకులు ఎం, అశోక్, శ్రీకాంత్, సురేష్, అనీల్ రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

కొండపర్తిలో హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-ఐనవోలు

కొండపర్తి గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ కట్కూరి రాజమణి బెన్‌సన్ ఆధ్వర్యంలో లేబర్ కార్డు వారు హెల్త్ క్యాంపు నిర్వహించి బిపి, షుగర్ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కంజర్ల సంపత్ రావు, వార్డు సభ్యులు బొక్కల నారాయణ,అంకుస్ రవికుమార్, గుగ్గిల విజేందర్, నిరటి రాంబాబు,కొసన శ్రీజ రాజశేఖర్ రెడ్డి, కట్కూరి స్వాతి చేంద్రమొగిలి,బుర్ర అనితా రాంబాబు గౌడ్, గువ్వల రజిత కష్ణబాబు, మాదాసు రజినీ వేణు,సుత్రపు అజయ్, గ్రామ కార్యదర్శి కొరివి లక్ష్మన్, కో-ఆప్షన్ సభ్యులు పులిగారి వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ ,కేశవ రెడ్డి, రాజేష్ రెడ్డి,దయాకర్, సాంబయ్య, డాక్టర్లు, గ్రామ నాయకులు, పజలు పాల్గొన్నారు.



విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక రంగాల్లో రాణించాలి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి





నవతెలంగాణ-ఆత్మకూరు

విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక రంగాల్లో రాణించినప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతారని రాబోయే తరాలకు పునాది విద్యార్థులు అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రహం పహడ్ గ్రామంలోని ఎస్వీ బిఈ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ అధ్యక్షతన శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేకు విద్యార్థులు, ఉపాధ్యాయబృందం ఘన స్వాగతం పలికారు. విద్యార్థులు డాన్స్, సాంస్కతిక కార్యక్రమాలను ఎమ్మె ల్యే జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.

అనంతరం క్రీడా, సాంస్కతిక పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందించారు. అనంతరం పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐ రవిరాజు, పాఠశాల నిర్వహకులు, విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆర్‌టీసీ బస్సులు ప్రారంభం

పరకాల : పట్టణంలోని ఆర్టీసీ డిపో బస్టాండ్ ప్రాంగణంలో ఎమ్మెల్యే రేవూరి కొత్త బస్సులను ప్రారంభించారు.శనివారం స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ ఆధ్వర్యంలో పరకాలకు కొత్తగా ఏడు బస్సులను ఆర్టీసీ యాజమాన్యం ఏర్పాటు చేయడంతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి స్థానిక బస్టాండ్ ప్రాంగణానికి చేరుకొని నూతన బస్సులను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆర్టీసీ యాజమాన్యం ,నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్‌కు ఉత్తమ పురస్కారం అవార్డు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ వీబి. కమలహాసన్ రెడ్డి చేతుల మీదుగా హనుమకొండ బెస్ట్ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్‌గా, విజిలెన్స్ సెల్ అధికారిగా జన్ను కిరణ్‌కుమార్ అవార్డు శుక్రవారం హైదరాబాదులో అందుకున్నారు. ఈ సందర్భంగా జన్ను కిరణ్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ వి. బి. కమలహాసన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నేను విధి నిర్వహణలో నైతిక చట్టపరమైన ప్రమాణాలను పాటిస్తూ నకిలీ మందులు నెట్వర్క్ ముఠాను చేదించి, డ్రగ్స్ అంతర్జాతీయ ముఠాను పట్టించడం జరిగింది. విధి నిర్వహణలో వెనుకాడకుండా, ప్రలోభాలకు లొంగకుండా నైతిక విలువలను పాటిస్తూ, ఫార్మసీ మెడికల్ షాప్ లోని ప్రతి రోజు తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. మెడికల్ షాప్ వారు గడువు ముగిసిన మందులను ఇవ్వకూడదని, డాక్టరు రాసిన మందులనే ఇవ్వవలెను కోరడం జరిగింది. ఎన్నో విజయ శిఖరాలు అధిరోహించి మన జిల్లాకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వస్తానన్నారు. ఈ సందర్భంగా మెడికల్ ఫార్మసీ అసోసియేషన్, డ్రగ్స్ ఆఫీస్ సిబ్బంది అధికారులు వివిధ సంఘాల ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న 16 కిలోల గంజాయి పట్టివేత



నవతెలంగాణ-కాజీపేట

అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని 16 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు కాజీపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ తెలిపారు, ఆయన తెలిపిన పూర్తి వివరాలు మేరకు స్టేట్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు కొంతమంది ఒడిస్సా విశాఖపట్నం నుంచి ముంబై గుజరాత్ పట్టణాలకు రైళ్లలో ఎండు గంజాయి రవాణా చేస్తున్నారనే ఖచ్చితమైన సమాచారం మేరకు శుక్రవారం పోలీసులు చేపట్టిన తనిఖీలలో భాగంగా కాజీపేట రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం చివరన ఒక వ్యక్తి అనుమానంగా కనిపించగా అట్టి వ్యక్తినీ అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా గంజాయి లభ్యమైనట్లు తెలిపారు, నిందితుడు ఒరిస్సా రాష్ట్రం గాంజం జిల్లా కి చెందిన సూర్యనారాయణ గుర్తించడం జరిగిందని తెలిపారు, సులువుగా డబ్బు సంపాదించాలని ఆలోచనతో నిందితుడు విశాఖపట్నం పరిసర ప్రాంతాలలో గంజాయి కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు పట్టుకోవడం జరిగిందన్నారు. నిందితుడి పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు. ఎవరైనా ఎండు గంజాయిని రవాణా చేసిన, అమ్మిన, కొనుగోలు చేసిన, సేవించిన వారిపై ఎన్డిపిఎస్ ఆక్ట్ ప్రకారం చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని, ఇటీవల కాలంలో గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలపై ఎక్సైజ్ శాఖ పూర్తిగా దృష్టి సారించిందని, పూర్తిగా ఇంటెలిజెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేసి సంబంధించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు, విద్యార్థులు, యువత గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని తెలిపారు.

ఈ దాడులలో ఎస్సై తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ ఖలీల్, సిబ్బంది కోటి, వీరమల్లు, రవీందర్, లాలయ్య, అయుబ్ తదితరులు పాల్గొన్నారు.

పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం



నవతెలంగాణ-కాజీపేట

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ కాజీపేట కమిటీ ఆధ్వర్యంలో రైల్వే స్టేడియం నందు జనవరి 16 నుండి నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి శుక్రవారం బహుమతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాజీపేట ఎలక్ట్రికల్ లోకో షెడ్ సీనియర్ డిఈఈ ప్రశాంత్ కష్ణ సాయి, సీనియర్ డిఎంఈ స్వరాజ్ కుమార్ హాజరై గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు, అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గెలుపొందిన జట్టులకు బహుమతులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత పరిపాలనను దశాదిశా పరచుకోవడంలో భాగంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగాన్ని జనవరి జనవరి 26న అమలు పరచడం జరిగిందని, ఆరోజును గణతంత్ర దినోత్సవంగా దేశం జరుపుకుంటున్న అన్నారు, స్వతంత్రం పోరాడిన మహనీయులను గుర్తించుకోవాలని దేశంలో విభిన్న మతాలు కులాలు ఉన్నప్పటికీ భారతీయులంతా ఒక్కటేనని ఐక్యతతో దేశాభివద్ధికి కషి చేయాలి అన్నారు,పోటీలో భాగంగా గెలుపొందిన విజేతలకు సాంస్కతిక కార్యక్రమాలలో చిన్నారులకు చిత్రలేఖనం, వ్యాసరచన, జానపద నత్యాలు, ఫోక్ డాన్సులు, ఇండోర్ గేమ్స్ నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించగా, క్రికెట్లో డిజిల్ షెడ్ ఇన్స్టిట్యూట్ జట్టు మొదటి స్థానం, ఆర్పిఎఫ్ జట్టు గన్న రఫ్ గా నిలిచి ట్రోఫీని అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు కాలువ శ్రీనివాస్, ఎస్ఎమ్ఎమ్ అమిత్ దివేధి, డిఎస్టి పెహలావత్ హేమంత్ కుమార్, కాజీపేట పాలి క్లినిక్ సీనియర్ ఎంఎస్ డాక్టర్ నిరంజన్, ఏడిఎంఈలు భాను ప్రసాద్, రాజశేఖర్, రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ కాజీపేట సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్, జాయింట్ సెక్రెటరీ రాజయ్య, కోశాధికారి రాజేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ధారావత్ రఘు, ప్రశాంత్, రవి కిరణ్, ప్రవీణ్, ఎస్సార్ ప్రశాంత్, ఆర్గనైజర్లు మహేష్, సునీల్, అనిల్ కుమార్, మహేష్ కుమార్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జయగిరి గురుకులం నుండి పారిపోయిన విద్యార్థులు

- రాత్రిపూట అనుమానంతో పట్టుకున్న నాయకుడు
- నిర్వాహకుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న ప్రజలు
- బాధ్యులపై చర్యలకు డిమాండ్



నవతెలంగాణ-హసన్ పర్తి

హనుమకొండ మహాత్మా జ్యోతిభా పూలే బాలుర పాఠశాల 8వ తరగతి విద్యార్థులు కమలాపూర్ కు చెందిన నిఖిల్, సాయివిగ్నేష్, పత్తిపాకకు చెందిన శ్రీచరణ్ లు గురుకులం నుంచి తప్పించుకొని పారిపోతుండగా చింతగట్టు బీఆర్ఎస్ నాయకుడు నద్దునూరి నాగరాజు గుర్తించారు. వెంటనే ప్రిన్సిపాల్ జ్యోతికి ఫోన్ లో సమాచారం అందించగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్తూ దాట వేసే ప్రయత్నం చేశారు. దీంతో ఆ నాయకుడు కలుగజేసుకొని గురుకులం నుంచి విద్యార్థి పారిపోయే పరిస్థితికి కారణాలు నిలదీశారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల విద్యార్థుల ప్రాణాలకే ప్రమాదమని హెచ్చరించారు.

ఇందుకు బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ విషయంపై విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి దర్యాప్తు చేసి బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకొని పిల్లల ప్రాణాలు కాపాడాలని ప్రజలు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

జాతీయ జెండావిష్కరణలో సర్పంచ్‌ల పెత్తనం

నవతెలంగాణ-భీమదేవరపల్లి

గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయాల ఎదుట పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేయాలి రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా అన్ని గ్రామ పంచాయతీల ఎదుట సర్పంచులు జాతీయ జెండా ఎగురవేసి తమ పెత్తనం చెలాయించారు పంచాయతీ కార్యదర్శులకు అవకాశం ఇవ్వకుండా తమ పదవి కాలం అయిపోతుంది చివరగా జాతీయ జెండాను మేమే ఎగురవేస్తామని దబాయించి గ్రామ పంచాయతీల ఎదుట జాతీయ జెండా ఎగురవేశారు మండల పరిషత్ కార్యాలయం ఎదుట మాత్రం ఎంపీడీవో భాస్కర్ జాతీయ జెండాను ఎగరవేశారు దీనిపై ఎంపీడీవో భాస్కర్ ను వివరణ అడగగా గ్రామాల్లో గణతంత్ర దినోత్సవానికి సైతం పంచాయతీ కార్యదర్శులకు బదులుగా సర్పంచులు జాతీయ జెండాను ఎగరవేసి అధికారం ఉందని ఎంపీడీవో వివరణ ఇచ్చారు.

రోడ్డు నాణ్యతను పరిశీలించిన ఎన్‌క్యూఎం అధికారులు



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నేషనల్ క్వాలిటీ మానిటరింగ్ కమిటీ ద్వారా తనిఖీ చేస్తామని సెంట్రల్ కమిటీ అధికారి సంజీబు లాహెూన్ తెలిపారు. గూడూరు నుండి ధర్మాపురం వరకు 20కిలోమీటర్ల పంచాయతీ రాజ్ రోడ్డును శుక్రవారం పరిశీలించారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకంలో 14 కోట్ల రూపాయలతో బీటి రోడ్ పూర్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణం చేసిన కాంట్రాక్టర్‌కు రోడ్ నాణ్యత తనిఖీ చేసిన తరువాతనే పూర్తి బిల్లు చెల్లించడం జరుగుతుందని పంచాయతీరాజ్ డిఈ రామలింగయ్య చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ ధర్మేందర్, సిబ్బంది, కేంద్ర కమిటీ పరిశీలకులు పాల్గొన్నారు.

వాస్విక్ ఫౌండేషన్ సేవలను అభినందించిన సీఎం



నవతెలంగాణ-బచ్చన్నపేట

వాస్విక్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డిని, అఖిల భారత కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలుపుతూ గణతంత్రం దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు రకాల అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వాస్విక్ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాల సంతృప్తిని వ్యక్తపరుస్తూ అభినందించారన్నారు. ఈ కార్యక్రమంలో వాస్విక్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి, గౌరవ సలహాదారు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి పునరంకితం కావాలి : కలెక్టర్







నవతెలంగాణ-జనగామ

జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు పునరంకితం కావాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ శివలింగయ్య డీసీపీ సీతారాంతో పాటు ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి పల్లె రాజేశ్వర్ రెడ్డిలతో కలిసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరవేసేందుకు అధికారులు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా వికలాంగులు, యువతకు ఉపాధి ఉద్యోగాల కల్పన నైపుణ్యాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి అభివృద్ధి సంక్షేమ పథకాన్ని గ్రామాల్లోని ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. జిల్లా ఐసిడిఎస్సి ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులు నృత్యం అద్భుతంగా ప్రదర్శించారు. జఫర్గడ్ మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినిలు అద్భుతంగా నిత్య ప్రదర్శన కనబరిచారు.

ఉత్తమ ప్రతిభ అవార్డుల ప్రధానం...

జిల్లాలోని ఆయా ప్రభుత్వ శాఖలలో ప్రతిభను కనబరిచిన ఉద్యోగులకు ఉత్తమ ప్రతిభ అవార్డులను ప్రధానం చేశారు. వీరికి జిల్లా కలెక్టర్ ఉత్తమ ప్రతిభ ప్రశంసల పత్రాన్ని జిల్లా కలెక్టర్ శివలింగయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. వీరితోపాటు రెవిన్యూ, పోలీస్ ఆయా సంక్షేమ శాఖల, పంచాయతీరాజ్ శాఖ ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ విద్యా విభాగం తదితర శాఖల నుండి ప్రతిభా కనబరిచిన ఉద్యోగులందరికీ ప్రశంస పత్రాలను కలెక్టర్‌తో పాటు డీసీపీ సీతారాం అదనపు కలెక్టర్లు అందజేశారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

జనగామ కలెక్టరేట్ : గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం స్థానిక వీవర్స్ కాలనీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్యకర్తలు స్వీట్స్ పంపిణీ చేశారు. 12వవార్డు అధ్యక్షులు వంగ యుగేందర్ అధ్యక్షతన గుడి దగ్గర జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ శ్రీనివాస్, కోడం శ్రీనివాస్, బొంతపల్లి నాగరాజు, బొంతపల్లి వెంకటేష్, కాముని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ కార్యాలయంలో....

గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం స్థానిక కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, నాయకులు నరసింగ రావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర కృష్ణస్వామి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, ఉమ్మడి జిల్లా వరంగల్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి మేడే శ్రీనివాస్, పట్టణ మాజీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మల్లేశం, కౌన్సిలర్ వంగాల కళ్యాణి, గాదపాక రామచంద్రం, జక్కుల అనిత వేణుమాధవ్, నాయకులు మోటె శ్రీనివాస్, రంగు రవి, అందాలు తదితరులు పాల్గొన్నారు.

16వ వార్డులో...

గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక 16వ వార్డులో కౌన్సిలర్ గాదపాక రామ్‌చందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్త కొమ్మూరు ప్రతాపరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పిసిసి మెంబర్ శ్రీనివాసరెడ్డి, బుచ్చిరెడ్డి, మేడె శ్రీనివాస్, ఆలేటి సిద్ధి రాములు, జక్కుల హరిత వేణుమాధవ్, ముత్యాలు, యాదగిరి పాల్గొన్నారు.

కలెక్టరేట్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య జాతీయ జెండాను ఆవిష్క ంచారు. అంతకు ముందు ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో పని చేసే ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగుల అవార్డులను అందజేశారు. వివిధ శాఖలు ప్రత్యేకంగా స్టాల్స్‌ను ఏర్పాటు చేయగా కలెక్టర్‌తో పాటు అదరపు కలెక్టర్లు పింకేష్ కుమార్, సుహాసిని తదితరులు వాటిని సందర్శిం చారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి, మున్సిపల్ చైర్మన్ పోకల జమున,అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పుల : మండలం కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ జొన్నగోని హరిత సుదర్శన్ గౌడ్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై దూదిమెట్ల నరేష్, అక్కరాజుపల్లిలో సర్పంచ్ అమీర్‌శెట్టి వీరేందర్, మరియాపురంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు బిరెడ్డి జాజిరెడ్డి, అబ్దుల్‌నాగారంలో సర్పంచ్ అర్జుల రమా సంపత్ రెడ్డి, వివిధ గ్రామాల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నవ్య, జనమ్మ, రాజు, కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, రాజు, రవి, అనూప్, సాంబ రాజు, తరుణ్, కాంగ్రెస్ నాయకులు రాజు యాదవ్, పలుచని రమేష్, కనక చారీ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘనపూర్ : గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజయ్య బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం, ఆర్డీఓ వాసం రామ్మూర్తి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఏసీపి శ్రీనివాసరావు, సీఐ సట్ల రాజు, ఏఎంసి కార్యదర్శి జన్ను భాస్కర్, పీఆర్ ఏఈ రామక్రిష్ణ వారి వారి కార్యాలయాల్లో, శివునిపల్లి జీపీలో డీఎల్పీఓ వరప్రసాద్, పీఏసీఎస్ సీఈఓ మగ్దుం అలీ, జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీపీ భావన్ల నాగజ్యోతి కృష్ణంరాజు, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కంకల సతీష్ కుమార్, బచ్చన్నపేట గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ సిద్ధార్థ రెడ్డి, టిఆర్ఎస్ కార్యాలయం వద్ద పార్టీ అధ్యక్షుడు బోడిగం చంద్రరెడ్డి, కాంగ్రెస్ గద్దె వద్ద ఆ పార్టీ మండలాధ్యక్షుడు వంచ వెంకటరెడ్డి, బిజెపి కార్యాలయంలో సద్ది సోమిరెడ్డి, ప్రాథమిక వ్యవసాయ కార్యాలయంలో చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, ఆటో యూనియన్‌ల ఆధ్వర్యంలో ఆయా అధ్యక్షులు, ప్రైవేటు స్కూళ్లలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు బి.సుమలత, బిషప్ తుమ్మబాల హైస్కూల్లో టి.జోసెఫ్, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఆయా సంఘాల వద్ద పెరిక సంఘం ఆధ్వర్యంలో మంచాల వెంకటయ్య, శాఖ గ్రంథాలయం ఆవరణలో లైబ్రేరియన్ అరుణ,రైతు వేదికల్లో ఆయా క్లస్టర్ల ఏఈవోలు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో వార్డ్ మెంబర్లు గోలి బుచ్చిరాజు, కోడూరు మహాత్మాచారి, పెరిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు దాచేపల్లి మల్లేశం, జనగామ పెరిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సందెల బాల సిద్ధులు, జిల్లా యూత్ ప్రెసిడెంట్ మల్యాల హరినాథ్, పరపతి సంఘం అధ్యక్షులు లంకల కరుణాకర్, సంఘ సభ్యులు సందెల సత్యనారాయణ, సందెల వెంకటేష్, దాచేపల్లి అశోక్, లక్కర్స్ ఆంజనేయులు, లక్కర్స్ వెంకటేష్, బోసాని బాలరాజ్ పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు అందుకున్న అధికారులు

మండలంలో పనిచేస్తున్న రెవిన్యూ, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న ఇద్దరు అధికారులు బెస్ట్ ఎంప్లాయిస్ అవార్డులను అందుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన అవార్డుల ప్రధానంలో తాసిల్దార్ విశాలాక్షి, లైన్ మేన్ ఇర్రి వెంకట నర్సింహ రెడ్డికి ఉత్తమ అవార్డులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు వారిని అభినందించారు.

లింగాలఘనపురం : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వినయలత, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడిఓ సురేందర్, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ ప్రవీణ్, ఐకెపి కార్యాలయంలో ఎపిఎం శంకరయ్య, గ్రంథాలయంలో వెంకన్న, పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ మేడ తిరుమల్లయ్య, ఏఓ కార్యాలయంలో వెంకటేశ్వర్లు, పశువైద్యా కేంద్రంలో డాక్టర్ అనిత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కరుణాకర్ రాజు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, పుష్పకుమారి, అన్నపూర్ణ, విద్యుత్ కార్యాలయంలో ఏఈ శంకరయ్య, బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు దేవేందర్, గీతా కార్మికుల అధ్యక్షుడు శివాల్ స్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. చిన్నారులు, విద్యార్థులు, ప్రజలకు బిస్కెట్లు, మిఠాయి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వివిధ ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అంజయ్య, పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్సైతో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో వివిధ పార్టీ కార్యాలయంలో శ్రవణ్ కుమార్ అధ్యక్షులు జెండా ఎగరవేశారు.

కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న డిటి చంద్రమోహన్

స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న కోల చంద్రమోహన్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా స్వాతంత్ర వేడుకల సందర్భంగా ఉత్తమ అవార్డునందుకున్నారు. ఆయనను తోటి అధికారులు ప్రజాప్రతినిధులు అభినందించారు.

పాలకుర్తి : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. శుక్రవారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ తీరందాస్ వెంకటేశం, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అశోక్ కుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై లింగారెడ్డి, రోడ్లు భవనాల కార్యాలయంపై డిఈ జీవన్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, వ్యవసాయ కార్యాలయం ఎదుట ఏఈఓ రాధిక, జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయ ఉపాధ్యాయురాలు పి.శోభారాణి బాలికల వెలుగు గురుకుల పాఠశాలలో ఆ పాఠశాల ప్రిన్సిపల్ అనుముల లక్ష్మి, కస్తూర్బా పాఠశాల ఆవరణలో ఆ పాఠశాల ప్రిన్సిపల్ నవీన, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, బిఆర్ఎస్ కార్యాలయం వద్ద ఆ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్‌తో పాటు అన్ని గ్రామాలలో ఆయా గ్రామ పంచాయతీలలో, మండల కేంద్రంలో ఆటో యూనియన్, వివిధ కార్మిక సంఘాలు జాతీయ పతాకాలను ఎగురవేసి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్‌పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి మదర్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల నాగన్న గౌడ్, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, వివిధ గ్రామాలలో వార్డు సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఏఈఓగా నర్సింహ

స్టేషన్‌ఘనపూర్ : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిల్పూర్ మండల పరిధిలో వ్యవసాయ విస్తరణ అధికారి బూర్ల నర్సింహ శుక్రవారం ఉత్తమ ఏఈఓ అవార్డు అందుకున్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా కలెక్టర్ శివలింగయ్య చేతుల మీదగా ప్రసంశా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఏఈఓ నర్సింహ మాట్లాడుతూ వ్యవసాయశాఖ పనులలో రైతులకు అందుబాటులో ఉండి, వ్యవసాయ మెళకువలు, ఇతర సలహాలు అందించానన్నారు. కలెక్టర్ చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. తనకు ఈ అవార్డు రావడానికి కారణమైన తోటి సిబ్బందికి, రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ సేవలకు ప్రశంస

అటవీ శాఖలో ఉత్తమ సేవలకుగాను 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఫారెస్ట్ బీట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మండల కేంద్రానికి చెందిన చింత అంజయ్యకు ఉత్తమ సేవా అవార్డుతో పాటు రూ. 10వేల రివార్డు అందుకున్నారు. ఈ మేరకు పలువురు అభినందనలు తెలిపారు.



















చాకలి ఐలమ్మ భావితరాలకు స్ఫూర్తి

- తాటికొండలో ఐలమ్మ విగ్రహావిష్కరణ : ఎమ్మెల్యే కడియం



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

వీరనారి చాకలి ఐలమ్మ భావితరాలకు స్ఫూర్తిదాయకమని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని తాటికొండ గ్రామంలో వైస్ ఎంపిపి సర్పంచ్ చల్లా ఉమాసుధీర్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన, చాకలి ఐలమ్మ విగ్రహవిష్కరణ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఈనాటి యువతకు స్ఫూర్తి చిట్యాల ఐలమ్మ చేసిన వీరోచిత పోరాటమన్నారు. ప్రజలను విముక్తి చేసేందుకు, గడీలపై తిరుగుబాటు చేసి దున్నేవాడికి భూమి కావాలని, వెట్టిచాకిరి విముక్తి చేయాలని, దండు కట్టి భీమిరెడ్డి నర్సింహరెడ్డి అండదండలతో గ్రామ గ్రామాన సభలను నిర్వహించి, వీరోచిత పోరాట ఐలమ్మకు దక్కిందని, ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. రజక సంఘానికి నా వంతుగా కమ్యూనిటీ భవనం నిర్మించేందుకు నిధులు కేటాయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ల ఆశయ్య, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి, సర్పంచ్ చల్లా ఉమా సుధీర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మైలారం వెంకటేశ్వర్లు, కార్యదర్శి మదార్, కన్వీనర్ అక్కనపల్లి అంజయ్య, ఎంపిటిసిలు గన్ను నర్సింహులు, బెల్లపు వెంకటస్వామి, నరేందర్ రెడ్డి, బెలిదే వెంకన్న, రాపోలు మధుసూదన్ రెడ్డి, మారుజోడు రాంబాబు, బొల్లం అజయ్, నామాల బుచ్చయ్య, ఎడ్ల బాలరాజు, ఉప సర్పంచ్ రాములు, పొన్నం శ్రీనివాస్, బేతి మంజుల తదితరులు పాల్గొన్నారు.



గవర్నర్ రాజకీయాలు చేయొద్దు..

- గవర్నర్ స్పీచ్‌ను ఖండించిన ఎమ్మెల్యేలు కడియం, పల్లా

నవతెలంగాణ-జనగామ


రాజకీయాలకతీతంగా నడుచుకుంటూ రాజ్యాంగబద్ధంగా ఉండవలసిన గవర్నర్ తమిళసై రాజకీయంగా మలుచుకోవడం దురదృష్టకరమని ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డిలు మండిపడ్డారు. శుక్రవారం జిల్లా కేంద్రం సమీపంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గవర్నర్ తమిళసై గవర్నర్‌గా కాకుండా బిజెపి కార్యకర్తగా వ్యవహరించారని విమర్శించారు. గత ప్రభుత్వాలను నిందించడం సరైంది కాదన్నారు.తమ పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. ఇప్పటివరకు ఏ గవర్నర్ కూడా పొలిటికల్ స్పీచ్ ఇవ్వలేదన్నారు. ఆచరణకు సాధ్యంగానే అమలుకు నోచుకోలేని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలుకు నేటికీ ఏలాంటి కార్యరూపం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బెదిరిస్తే టిఆర్ఎస్ నాయకులు ఎవరు భయపడడానికి లేరన్నారు. ముఖ్యమంత్రి హుందాగా నడుచుకోకుండా ఇబ్బందికరంగా మాట్లాడడం సరైందికాదన్నారు.ఈ సమావేశంలో జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పి.జమున, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్యకు సన్మానం

నవతెలంగాణ-పాలకుర్తి

జనగామ జిల్లా దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లి నివాసి చిందు యక్షగానం కళాకారుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, గడ్డం సమ్మయ్యను శుక్రవారం గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) రాష్ట్ర కన్వీనర్ మొల్గురి యాకయ్యగౌడ్ కలిసి సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సాంస్కృతిక కళలు అంతరించిపోతున్న సమయంలో సమ్మయ్య కళను గుర్తించి అవార్డు ప్రధానం చేయడం హర్షణీయమన్నారు. సమ్మయ్య ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో ఆయన కుటుంభానికి కోటి రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించాలని, కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం రాష్ట్ర నాయకులు చిదురాల ఎల్లయ్య ముదిరాజ్ జిల్లా నాయకులు ఆకారం ఉపేందర్, యాదవ్ సంఘం జిల్లా నాయకులు సలేంద్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.




ఉత్తమ సర్పంచ్‌ను సన్మానించిన టీచర్లు

నవతెలంగాణ-తరిగొప్పుల

మండలంలోని అబ్దుల్‌నాగారం గ్రామంలో శుక్రవారం జెడ్పిహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృదం గ్రామ సర్పంచ్ అర్జుల రమా సంపత్ రెడ్డి, ఉపసర్పంచ్ బాషబోయిన రాజులను గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం ఘనంగాసన్మానించారు.అనంతరం హెచ్ఎంలు శ్రీనివాస్, వీరస్వామి మాట్లాడుతు ఈనెల 31తో పదవికాలం ముగియనున్న సందర్భంగా గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో పాఠశాల అభివృద్ధి పట్ల, విధ్యార్థులను ప్రోత్సాహంచడం పట్ల గ్రామ అభివృద్ధి ప్రదాత అర్జుల సంపత్ రెడ్డి సేవలు మరువలేనివన్నారు. అనంతరం తాటం వెంకటేశ్వర్లు మాట్లాడుతు సంపత్ రెడ్డి వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు అర్జుల సరోజనదేవి, రాంచంద్రారెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థుల ఆటల పోటీలకు గత 8 సంవత్సరాలనుండి బహుమతులు ప్రదానం చేయడం చాల గొప్పవిషయమన్నారు. అర్జుల సంపత్ రెడ్డి మాట్లాడుతూ పదవి ఉన్న లేకున్న నేనున్నంత కాలం గ్రామ అభివృద్ధిగాని, పాఠశాల అభివృద్ధివిషయంలోగాని నా సహకారాలు ఎల్లవేలల ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీచర్లు శ్రీనివాస్, పెద్దన్న, విక్రం, సుదర్శన్, వెంకట్ రెడ్డి, రోజారాణి, అరుణదేవి, సుజాత పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రాజయ్య పరామర్శ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కళ్లెం గ్రామానికి చెందిన మబ్బు భిక్షపతి మృతి చెందగా పూలమాల వేసి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య శుక్రవారం నివాళులర్పించి వారికీ తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

దూలమ్మ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని దుబ్బతండా(ఎస్) గ్రామ శివారు కేవులతండాకు చెందిన, పాలకుర్తి మండలం నవతెలంగాణ రిపోర్టర్ గుగులోతు దేవోజీ, రాములు తల్లి దూలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరాగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, గ్రామ సర్పంచ్ పసులాది సుశీల వెంకటేష్, సీనియర్ నాయకులు చిలువేర్ కృష్ణమూర్తి, నునావత్ హరిలాల్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, మొలుగూరి యాకయ్య గౌడ్, ఆకారపు ఉపేందర్, పన్నీరు వెంకన్న, పెనుగొండ రమేష్, లోనే శ్రీనివాస్, ఏలూరి యాకన్న, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కసరబోయిన కృష్ణమూర్తి, యూత్ నాయకులు కొండయ్య, ప్రవీణ్ నాయకులు తదితరులున్నారు.


విద్యార్థులకు స్కూల్‌షూస్ పంపిణీ

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని గుమ్మడివెల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని 53 మంది విద్యార్థులకు జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి స్కూల్‌షూస్ శుక్రవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కిరణ్ కుమార్, గుమ్మడివెల్లి సర్పంచ్ శ్రీపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ రవి, హెచ్.ఎం.రత్నాదేవి,ఎస్ఎంసీ చైర్మన్ బుగులయ్య, వెంకటయ్య, వేల్పుల మహేష్, పాశం నరేష్, వార్డుసభ్యులు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బార్ వర్కర్ ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-తాడ్వాయి

మేడారం ఆర్చిగేటు వద్ద బ్రాండ్ షాప్ యజమాని కొట్టాడని, వర్కర్ పెట్రోల్ మీద పోసుకొని నిప్పుట్టించుకుని ఆత్మహత్యయత్నం చేసున్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వరంగల్ పట్టణంలోని కరీమాబాద్ ఆర్మక బార్ యజమాని వర్కర్లతో మేడారం వనదేవతల దర్శనానికి వచ్చారు. బార్ సిబ్బంది మేడారం యాత్రలో బార్ యజమాని (కొట్టాడని) మందలించాడని మనస్థాపంతో బార్ వర్కర్ మేడిపల్లి సతీష్ మనస్థాపానికి గురై పెట్రోల్ పోసుకొని మేడారంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. సతీష్ తీవ్ర గాయాల పాలై పరిస్థితి విషమించడంతో స్థానిక వైద్యులు వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకుని స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కోటి చెరువును భూముల అక్రమణ నుండి రక్షించండి

- ఎమ్మెల్యే మురళి నాయక్‌కు రైతుల వినతి



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని కోటి చెరువు ఆయకట్టు రైతులు శుక్రవారం చెరువు శిఖం భూములను అక్రమణం నుండి రక్షించాలని అక్రమంగా తోడిన వ్యవసాయ భూములను పూడ్చి వేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసిన ఆయకట్టు రైతులు కోటి చెరువులో జరుగుతున్న అక్రమాల గురించి తెలియజేశారు. స్పందించిన ఎమ్మెల్యే మురళి నాయక్ వెంటనే జిల్లా కలెక్టర్‌ను చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోడి చెరువు ఆయకట్టు రైతులు జున్నూరు వెంకన్న, బుర్ర శ్రీనివాస్ రెడ్డి, సమ్మట శ్రీనివాస్, నూకల ఉపేందర్, తోటకూరి సోమయ్య, గిరిశెట్టి ఎల్లయ్య, పసునూరి కటయ్య తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య నగర్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర గ్రామం సుందరయ్య నగర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి రెడ్డి సాంబశివ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పొదిళ్ల చిట్టిబాబు, గొంది రాజేష్, ఐద్వా జిల్లా కార్యదర్శి కారం రజిత, మండల సభ్యులు సోమ మల్లారెడ్డి, అంబాల మురళి, పసర సిపిఎం పార్టీ కార్యదర్శి కడారి నాగరాజ, గ్రామ కమిటీ సభ్యులు అంబాల పోషాలు, జుట్టబోయిన రమేష్, పల్లపు రాజు, ముమ్మడి ఉపేంద్ర చారి, సప్పిడి ఆదిరెడ్డి, గరువు ఐలయ్య, మంచోజు బ్రహ్మచారి, డివైఎఫ్ఐ పిట్టల అరుణ్, సుందరయ్య నగరు వాసులందరూ పాల్గొన్నారు.

జాతీయ జెండా ఆవిష్కరణలో వాగ్వాదం

- పోలీసుల చొరువతో సద్దుమణిగిన గొడవ



నవతెలంగాణ-తొర్రూరు

గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ప్రొటోకాల్ ప్రకారం ప్రభుత్వ అధికారులు మాత్రమే జెండా ఆవిష్కరణ చేయాలి. కానీ మేమే ఆవిష్కరణ చేయాలి అని బీఆర్ఎస్ నాయకులు... లేదు చేయొద్దని కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వి వివాదం చోటు చేసుకుంది. గత ప్రభుత్వ హయాంలో తొర్రూరు ప్రభుత్వ హైస్కూల్లో వంద అడుగుల జాతీయ జెండాను ఏర్పాటు చేశారు. అలాగే దీని నిర్వహణ కోసం కమిటీని వేశారు. అప్పటినుండి కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేవారు. దీని భద్రతా కోసం ఫెన్సింగ్, గార్డెనింగ్, సిసి కెమెరాల ఏర్పాటు చేశారు.కాబట్టి బీఆర్ఎస్ నాయకులు మా ప్రభుత్వంలో మా నిధులతో ఏర్పాటు చేశాము కాబట్టి మేమే జెండా ఆవిష్కరించాలని అనగా.. లేదు ప్రభుత్వ అధికారులు మాత్రమే జెండా అవిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు పట్టుపట్టారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఆర్డిఓ నరసింహారావు, స్థానిక సీఐ సత్యనారాయణ ఎస్ఐ జగదీష్ ఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలను శాంతింప చేశారు. అనంతరం జండా హై స్కూల్ ఆవరణలో ఉన్నందున స్థానిక ప్రధానోపాధ్యాయులు జె.లక్ష్మీనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇరు పార్టీల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

ఆర్డిఓ నరసింహారావు వివరణ....

స్థానిక హైస్కూల్లో ఏర్పాటు చేసిన జెండాను ఆవిష్కరించే విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చసుకుందని, ఇరు వర్గాలు పరస్పరం వాగ్వివాదానికి దిగడంతో వారికి నచ్చచెప్పి జాతీయ జెండా హై స్కూల్ ఆవరణలో ఉండడంతో ప్రధానోపాధ్యాయులు జె.లక్ష్మీనారాయణ ఆవిష్కరించారని, దీంతో గొడవ సద్దుమణిగిందని ఆర్డీవో తెలిపారు.

విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం చొరవ చూపాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యస్.మల్లారెడ్డి డిమాండ్ చేశారు. టిఎస్ యూటీఎఫ్ మహబూబాబాద్ మండల మహాసభలో మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి నూతన ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ అన్నిటిని జమ చేయాలనీ, ఉద్యోగ, ఉపాధ్యాయుల ఇవ్వాల్సిన మూడు డిఎలను ప్రకటించాలని, పిఆర్‌సి కమిటీ రిపోర్ట్ తెప్పించుకుని అమలు చేయాలని, పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఏ.మురళీకృష్ణ, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి జి సంజీవ, కే.శ్రీనివాస్, ఉపాధ్యాయులు బి.సౌభాగ్య, ఎం.కుమార్,నాగేశ్వరావు, వీరాస్వామి, వెంకట్, హరి నాయక్, బ్రహ్మం, ప్రసాద్, రాణి, మైసయ్య, సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్క చిత్ర పటానికి క్షీరాభిషేకం



నవతెలంగాణ-గోవిందరావుపేట

రాఘవపట్నం వంతెన మరమ్మత్తు కొరకు, సమ్మక్క గుడికి కలిపి 45 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు సీతక్క చిత్రపటానికి శుక్రవారం రాఘవపట్నం గ్రామస్తులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కంటెం సూర్యనారాయణ మాట్లాడుతూ మంత్రి సీతక్క రాఘవపట్నం దెయ్యాలవాగు వంతెన కోసం 40లక్షల రూపాయల నిధులు, సమ్మక్క సారలమ్మ తల్లులకు 5లక్షల రూపాయల నిధులు విడుదల చేసినందుకు గాను గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోరం రామ్మోహన్, దబ్బకట్ల రంగారావు, మంకిడి రవి, ఎండి. షరీఫ్, దబ్బకట్ల జనార్ధన్, పాయం స్వరూప, కంతెం విజయలక్ష్మి, బొడిగా అనసూర్య, కంటేం సాంబలక్ష్మి, నేహా తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



నవతెలంగాణ-వెంకటాపురం

వెంకటాపురం పోలీస్ సర్కిల్ ఆధ్వర్యంలో శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరం రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ ప్రారంభించారు.వాజేడు, వెంకటాపురం, పేరూరు పోలీస్‌స్టేషన్‌ల పరిధిలోని 200 మందికి పైగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. సీఆర్పీఎఫ్ 39 బెటాలియన్ కామాండెంట్ ఆర్.కె.పాండా ఆదేశాల మేరకు ఆ కంపెనీ డీఎస్పీ ప్రశాంత్‌తో పాటు సిబ్బంది రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ శిబిరానికి సహాయం అందించిన చేయూత ఫౌండేషన్ వారికి పోలీసు శాఖ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో వెంకటాపురం, వాజేడు ఎస్సైలు ఆర్.అశోక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వర్కింగ్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-బయ్యారం

మండల వర్కింగ్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ముదిరెడ్డి వీరారెడ్డి మామిడి తోటలో వర్కింగ్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి మండల వర్కింగ్ ప్రెస్ క్లబ్ పాత కమిటీనీ రద్దు చేస్తూ, నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ వర్కింగ్‌ప్రెస్‌క్లబ్ బయ్యారం మండల అధ్యక్షులుగా ఏబీఎన్ ఉప్పలపాటి దినేష్, ప్రధాన కార్యదర్శిగా నవతెలంగాణ ఇస్లావత్ నరేష్, ఉపాధ్యక్షులుగా షేక్ నాగుల్ మీరా, సహాయ కార్యదర్శిగా సూర్ణపాక రమేష్,కోశాధికారిగా సింగారపు రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు కృషి చేస్తామని తెలిపారు. ఈ ఎన్నికల్లో సభ్యులు బండారి వీరన్న, వేమిశెట్టి సతీష్, మండా రవి, వేమిశెట్టి గిరిబాబు, తోట శ్రీను, పిల్లల నరసింహారావు, వర్మా ప్రకాష్, జక్కుల రామకృష్ణ, హాలవత్ లాలు, భయ్య గణేష్, కుంట ప్రభాకర్ పాల్గొన్నారు.

నూతన కమిటీకి ఘన సన్మానం

మండల వర్కింగ్ ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని శుక్రవారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండల వర్కింగ్ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఉప్పలపాటి దినేష్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఇస్లావత్ నరేష్, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన షేక్ నాగుల్ మీరా, సహాయ కార్యదర్శిగా సూర్నపాక రమేష్, కోశాధికారిగా సింగరపు రమేష్‌లు ఎన్నికైన శుభ సందర్భంగా వారికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీను, జర్పుల శ్రీను, వర్కింగ్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు వేమ్మిశెట్టి సతీష్, నరసింహారావు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఉదయం 8 గంటలకు సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్, డేవిడ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గాంధీ చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి కలెక్టర్ అద్వైత్ కుమార్ జాతీయ జెండాను ఎగుర వేశారు. ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం 9 గంటలకు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ పాటిల్‌తో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి పోలీస్ శాఖ వారి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా అభివృద్ధిపై రూపొందించిన ప్రగతి నివేదికను చదివి వినిపించారు. తనంతరం స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు. జిల్లాలో ఉత్తమ సేవలందించిన 184 మంది అధికారులకు సిబ్బందికి ప్రశంస పత్రాలు అందించి అభినందించారు. వివిధ పాఠశాలల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింప చేశాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి పథకాలపై ఏర్పాటుచేసిన 17 స్టాల్స్‌ను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి రవికిరణ్, జిల్లా అధికారులు పోలీస్ శాఖ అధికారులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా న్యాయస్థానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పసుపులేటి చంద్ర శేఖర ప్రసాద్, పోలీసు వారితో గౌరవ వందనం స్వీకరించిన అనంతరం, సబ్ జడ్జి సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ప్రభుత్వ న్యాయవాదులు, సీనియర్ న్యాయవాదులు, కోర్టు కార్యాలయ సూపరింటెండెంట్, సబాడినేటర్లు, కోర్టు సిబ్బంది తదితరులు అందరూముందుగా మహనీయలకు పూలతో స్మరించిన అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపు లేటి చంద్ర శేఖర ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మహనీయలను గుర్తు చేస్తూ భూమి మీద పుట్టిన ప్రతి వాళ్ల కూడా దేశం మనకేమిచ్చిందని ప్రతివారు ప్రథమంగా ప్రశ్నిస్తూనే ఉంటారని రాజ్యాంగంలో ప్రాథమికంగా రకరకాల హక్కులను కల్పించారన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతలను నిర్వహించినప్పుడు మాత్రమే హక్కులను కాపాడుతామనేది నా యొక్క ప్రగాఢ సూచన అని నమ్మకం అన్నారు. సమాజానికి సేవ చేయాల్సిన బాధ్యత ప్రతి పౌరుడికి ఉందని గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. విజయం సాధించిన వారికి బహుమతులను ప్రధాన న్యాయమూర్తి, మిగత న్యాయ మూర్తులతో పాటు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చేతుల మీదుగా అందజేశారు.

సమరయోధుల త్యాగ ఫలం.. నేటి గణతంత్ర సంబరం : మంత్రి సీతక్క









నవతెలంగాణ-ములుగు

ఎంతోమంది త్యాగాల ఫలితంగానే నేడు గణతంత్ర దినోత్సవాన్ని దేశం మొత్తం సంబరంగా జరుపుకుంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో,గాంధీపార్క్ ఎదుట, డీసీఎం యూనియన్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను శుక్రవారం మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను, త్యాగమూర్తులను స్మరిస్తూ సెల్యూట్ చేసే రోజు కూడా ఇదేనని సీతక్క అన్నారు. అమర వీరుల త్యాగాలను గుర్తుతెచ్చుకుంటూ మన గుండెల్లో నిండిన దేశభక్తిని చాటుతూ సగర్వంగా మన భరతమాతకు వందనాలు తెలుపుకుందామని కోరారు. ప్రభుత్వం పారదర్శక పాలన అందించడానికి, సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుండి 2 లక్షల 50 వేల 367 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, రాష్ట్ర, జిల్లా, మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజ్యాంగం హక్కులను అందించడమే లక్ష్యం : ఎస్పీ

రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతీఒక్కరికి అందించడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ పిలుపు నిచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ జిల్లాలోని పోలీస్ సిబ్బందితో కలిసి మువ్వన్నెల జెండాను ఏగురవేసి సిబ్బందితో కలిసి గణతంత్ర వేడుకలను కన్నులపండుగగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మన భారత గడ్డమీద పుట్టిన ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించడానికి, హక్కులను పొందడానికి, సమన్యాయాన్ని అందరూ చదువుకునే అర్హతని కల్పించింది మన భారత రాజ్యాంగమని, రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుంటూ దేశం అభివృద్ధికి పాటుపడాలని తెలియచేస్తూ ములుగు జిల్లా ప్రజలకు అధికారులకు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి అశోక్ కుమార్, అదనపు ఎస్పీ సదానందం, డీఎస్పీ రవీందర్, సిఐ, ఎస్ఐ, అధికారులు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగాలి : కలెక్టర్

ప్రభుత్వ మార్గదర్శకాల అనుగుణంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను తంగేడి మైదానంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ ప్రసంగించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి ప్రసంగించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్వాతంత్ర సమరయోధులను ఘనంగా సన్మానించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు బహూకరించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పి షబరిష్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి.శ్రీజ, ఓఎస్డి అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ రెవిన్యూ డి.వేణు గోపాల్, అదనపు ఎస్పీ సదానందం, ఆర్డిఓ కే.సత్యపాల్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనుల ఆర్థిక ఎదుగుదలకు కృషి : ఐటీడీఏ పీవో



ఏటూరునాగారం ఐటిడిఏ : ఐటీడీఏ పరిధిలోని గిరిజనుల ఆర్థిక ఎదుగుదలకు ఐటీడీఏ నిరంతరం కృషి చేస్తుందని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను పీఓ ఎగురవేశారు. ముందుగా పీఓను గౌరవ వందనంతో స్కౌట్స్ విద్యార్థులు, ఐటిడిఏ అధికారులు పిఓకు స్వాగతం పలికారు. అనంతరం పోలీసులు గౌరవ వందనం చేశారు. అదేవిధంగా ఐటీడీఏ ద్వారా చేపట్టిన పథకాలను పివో వివరించారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక సంస్కృతి సంప్రదాయాలతో జీవిస్తున్న గిరిజన తెగలను విద్య, వైద్య రంగాలలో అభివృద్ధికి కృషి చేస్తూ ఆరోగ్య సంరక్షణ చర్యలను విస్తత పరిచి వారి జీవన ప్రమాణాలను పెంచేందుకు ఐటీడీఏ కృషి చేస్తోందన్నారు. మేడారం జాతర సందర్భంగా 21 శాఖలతో రూ. 75 కోట్ల అంచనతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా ఐటీడీఏ పరిధిలో ఉత్తమంగా సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టి ఆట పాటలతో అలంరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, డీడీ పోచం, తహశీల్దార్ ఖాజామొహినొద్దీన్, సీఐ రాజు, ఎస్సై గుర్రం కష్ణప్రసాద్, ఏఓ దామోదరస్వామి, ఎస్ఓ రాజ్‌కుమార్, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో జోరుగా ముందస్తు మొక్కులు





నవతెలంగాణ-తాడ్వాయి

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రసిద్ధిగాంచింది. ఈ మహాజాతర వచ్చే నెలలో ఉన్నప్పటికీ ఇప్పటినుండే భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. మేడారం వనదేవతలు దర్శనానికి శుక్రవారం అధిక సంఖ్యలో భక్తులు సందర్శించారు. జంపన్న వాగు వద్దకు చేరుకొని పుణ్యస్నానాలాచరించి, గద్దెల వద్దకు చేరుకొని వనదేవతలకు ఇష్టమైన పసుపు కుంకుమ చీరే సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలనుంచే కాకుండా సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా భారీగా భక్తులు తరలి వచ్చారు. సమ్మక్క, సారలమ్మ ఆలయ పరిసరాలు జనసంద్రంగా మారుతున్నాయి. వనదేవతల గద్దెలు భక్తజనంతో కిటికటలాడుతున్నాయి. జంపన్నవాగులో పుణ్య స్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పించి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. మహా జాతరకు సమయం దగ్గర పడుతుండడంతో.. అధికారులు ఏర్పాట్లు పూర్తిచేయడంపై దృష్టి సారించారు. సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకునేందుకు ముందస్తుగానే పోటెత్తుతున్నారు. రోజూ లక్ష మందికిపైగా అమ్మవారిని దర్శించుకుంటున్నట్లు ఆలయ అధికారులు చెబుతున్నారు. అనూహ్యంగా భక్తుల రద్దీ పెరగడంతో మేడారం రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి.

క్యూలైన్ల ద్వారా దర్శనాలు

పోలీసు అధికారులు ఎండోమెంట్ అధికారులు, పూజారులు సందర్శకులకు అధిక సంఖ్యలో రావడంతో ఎలాంటి ఇబ్బందులు రాకుండా క్యూలైన్ల ద్వారా దర్శనాలను చేయిస్తున్నారు. గద్దెల ప్రాంగణంలో ఎక్కువ సమయం ఉండకుండా తొందరగా దర్శనం చేసుకుని బయటికి వెళ్ళే విధంగా అన్ని చర్యలు చేపట్టారు. దీంతో తొక్కిస లాంటివి జరగకుండా సాఫీగా సేఫ్టీగా దర్శనం చేసుకుంటున్నారు.మేడారం జాతరకు సంబంధించిన పనులకు ఈసారి గుత్తేదారులు తక్కువగా టెండర్లు వేశారు. పనులు నెమ్మదించాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నాణ్యతలో రాజీ పడకుండా సకాలంలో పనులు పూర్తి చేస్తామని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడీఏ పీవో అంకిత్ తెలిపారు.



అమరుల త్యాగాలను మరువద్దు : ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను ప్రతీ ఒక్కరు మరువద్దని, వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, నిరంజన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, గంజి ప్రసాద్ రెడ్డి, గంజి దేవేందర్ రెడ్డి, పెదగాని సోమయ్య, చిత్తలూరి శ్రీనివాస్, అచ్చిరెడ్డి, మండలాధ్యక్షులు సుంచు సంతోష్, అధ్యక్షులు సోమ రాజశేఖర్ పాల్గొన్నారు.

డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్ అందజేత

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి నెల్లికుదురు మండల లైన్స్ క్లబ్, ఎన్‌జిఎఫ్‌బికే పల్లి సహకారంతో డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను ఎంజిఎఫ్ సభ్యులకు అందజేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లింగమూర్తి ఎన్‌జిఎఫ్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు చిర్ర యాకాంతం గౌడ్, మహిపాల్‌రెడ్డి తెలిపారు. మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను ఎన్జీఎఫ్ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కొంత మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని, ఈ గ్రామానికి ఎన్‌జిఎఫ్ సంస్థ డెడ్ బాడీ ఫ్రీజర్ అందించడం పట్ల గ్రామ ప్రజలు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆర్‌సి శారద, జడ్సి నాగవణి, ఎంజిఎఫ్ కమిటీ సభ్యులు రాకేష్, నవీన్, అశోక్, సుమన్ చారి, ఉపేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.





పంట రుణాల వడ్డీలు సకాలంలో చెల్లించాలి

- సొసైటీ చైర్మన్ మూల మధూకర్ రెడ్డి

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని రైతులు సహకార సంఘంలో 2023 సంవత్సరంలో తీసుకున్న పంట రుణాలకు వడ్డీలు చెల్లించి సొసైటి అభివృద్ధికి సహకరించాలని సొసైటి చైర్మన్ మూల మధూకర్ రెడ్డి అన్నారు.శుక్రవారం రైతు సహకార సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొసైటిలో సభ్యులు 9030 వేల మందిఉన్నారని,వారిలో 2877 మంది వివిధ పంట రుణాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.అందులో ద్విచక్రవాహనాల రుణం 97 మందికి 39 లక్షల 19 వేల రూపాయలు, 44 మంది పాడి పశువులకు 28 లక్షల 09 వేల 61 రూపాయలు, 25 మంది లాంగ్ టర్మ రుణాలు వ్యవసాయ బావులు, మోటర్లకు 4 లక్షల 38 వేల 292 రూపాయలు రుణం పొంది ఉన్నారని తెలిపారు. వీరందరికీ ఖమ్మం డిసిసి బ్యాంకు 8 కోట్ల46 లక్షల 54 వేల 443 రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు. వీరిలో 947 మంది రైతులకు 2023 సెప్టెంబర్ మాసంలో 3 కోట్ల 87 లక్షల 62 వేల 241 రుణం మంజూరు చేసినట్లు తెలిపారు. 2023 ఫిబ్రవరి మాసంలో 1930 మంది రైతులకు 4 కోట్ల 58 లక్షల 43 వేల 202 రూపాయలు రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. 1930 మంది రైతులు తాము తీసుకున్న పంట రుణాల వడ్డీలు 98 లక్షల రూపాయలు రికవరి రానున్నట్లు తెలిపారు. వెంటనే రైతులు 2024 ఫిబ్రవరి మాసం 31 వరకు వడ్డీలు చెల్లించాలని కోరారు. అదే విధంగా సొసైటిలో పెండింగ్‌లో ఉన్న రుణాలు రైతులు సకాలంలో చెల్లించాలని లేని యెడల డిసిసి ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. వడ్డీలు సకాలంలో చెల్లించిన 330 మంది రైతులకు గత సంవత్సరంలో రుణాలను పెంచి ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. సొసైటీలో పంట రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో ప్రతీ సంవత్సరం వడ్డీలు చెల్లించి సొసైటీ అభివృద్ధితోపాటు, పంటరుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అధికారిగా సీఐ సత్యనారాయణ



నవతెలంగాణ-తొర్రూరు

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి పలువురికి ఆదర్శంగా నిలిచిన తొర్రూరు సిఐ వై.సత్యనారాయణను ఉత్తమ అధికారిగా శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్, ఎస్పిల చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. ఉత్తమ అధికారిగా ఎన్నికైన సిఐని పలువురు అభినందించారు.

నవతెలంగాణ
5
నమ్మదగిన తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం | జనవరి 27, 2024 | www.navatelangana.com

త్రివర్ణ పతాక రూపంలో కోటగుళ్ల గణపేశ్వరుడు



నవతెలంగాణ-గణపురం

గణతంత్ర దినోత్సవ పర్వదినాన్ని పురస్కరించుకొని గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శుక్రవారం స్వామివారిని త్రివర్ణ పతాక రూపంలో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. శుక్రవారం ప్రత్యేక రుద్రాభిషేకం అనంతరం సుమారు రెండు గంటలపాటు స్వామి వారిని పరిరక్షణ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అలంకరించగా పెద్ద ఎత్తున ఆలయానికి వచ్చిన భక్తులు త్రివర్ణ పతాక రూపంలో ఉన్న గణపేశ్వరున్ని దర్శించుకున్నారు. తహసిల్దార్ మురళీధర్ రావు, ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి లు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు నరేష్ వారిని సాదరంగా ఆహ్వానించి అర్చన ,అభిషేకం నిర్వహించిన అనంతరం. ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వీరి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ దేవేందర్, సిబ్బంది తిరుపతి గౌడ్ తదితరులు ఉన్నారు.

అంగన్వాడి సెంటర్లకు కుర్చీల బహుకరించిన సర్పంచ్



నవతెలంగాణ-చిట్యాల

75వ గణతంత్ర వేడుకలు పురస్కరించుకొని మండలంలోని జూకల్ గ్రామ సర్పంచ్ అంగన్వాడీ కేంద్రాలకు 50 కుర్చీలను బహుకరిం చినట్లు శుక్రవారం మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన పుట్టపాక మహేందర్ 75వ రిపబ్లిక్ డే సందర్భంగా జూకల్ గ్రామంలో ఉన్న 5 అంగన్వాడీ కేంద్రాలకు ఒక్కొక్క కేంద్రానికి అంగన్వాడి పిల్లలు కూర్చోవడానికి పది చిన్న కుర్చీలు మొత్తం 50 కుర్చీలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జంబుల తిరుపతి వార్డు సభ్యులందరూ ప్రజా ప్రతినిధులు అంగన్వాడీ కేంద్రాలకు పిల్లల కోసం కుర్చీలు ఇచ్చినందున టీచర్స్ పిల్లల తల్లిదండ్రులు సూపర్వైజర్ జయప్రద ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.



16న జరిగే బంద్‌ను విజయవంతం చేయాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బంధు సాయిలు

జిల్లా కేంద్రంలో ద్విచక్ర వాహన ర్యాలీ

నవతెలంగాణ-భూపాలపల్లి

మోడీ సర్కార్ కార్పొరేటు, మతతత్వ విధానాన్ని నిరసిస్తూ 16వ తారీఖున జరిగే దేశవ్యాప్త సమ్మె,గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బందు సాయిలు, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోల రాజేందర్ కోరారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని కారల్మార్క్స్ కాలనీలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్రంలో మోడీ సర్కారు అనుసరించే కార్పోరేట్ మతతత్వ విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా సమ్మె బందు నిర్వహిస్తున్నామని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వడంలో లోపం జరిగిందన్నారు. కార్మిక చట్టాలను సవరిస్తున్నారని ఆరోపించారు. పెట్టుబడుదారులకు అనుకూలంగా మోడీ సర్కారు వ్యవహరిస్తుందని ఆరోపించారు. రైతు వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నాడు. కూలీల వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నాడు. ధరలు విపరీతంగా పెంచాడని ఆరోపించారు. నచ్చుదానికి రెండు కోట్ల ఉద్యోగాలు అన్న మోడీ ఒక్క ఉద్యోగాన్ని కూడా నింప లే అన్నారు. కొత్త పరిశ్రమలు లేవు కొత్త కొలువులు లేక నిరుద్యోగుల సంఖ్య పెరిగే ఆత్మహత్యల పాల్పడుతున్నారని ఆరోపించారు. గ్రామీణ ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నాడు. అటవీ హక్కుల చట్టానికి తూట్లు పడుతున్నాయన్నారు. జీరో అకౌంట్ లో 15 లక్షలు చేస్తామన్న మోడీ ఒక్క రూపాయి బిళ్ళ కూడా వేయక ప్రజలకు అన్యాయం చేశాడన్నారు. బ్యాంకులు, బిఎస్ఎన్ఎల్, ఓడరేవులు, రైల్వేలు, విమానాలు, బొగ్గు రంగాన్ని, విద్య, వైద్యాన్ని కార్పొరేట్ శక్తులకు కారు చౌకకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఫిబ్రవరి 16వ తారీఖున దేశవ్యాప్తంగా జరిగే దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బందు లో బిజెపి, బిఎంఎస్ మినహా అన్ని కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు బిజెపి కార్పొరేటు మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే సమ్మె గ్రామీణ బందులో కలిసి వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సఘాల నాయకులు ఆకుదారి రమేష్, రవి కుమారు, గట్టు శంకర్, బిక్షపతి, పొలం చిన్న రాజేందర్,రాధారపు మల్లయ్య, గూడెల్లి శ్రీకాంత్, శ్రీధర్, వి లక్ష్మి సుజాత, అఖిల, ఆతుకూరి శ్రీకాంత్, స్వర్ణలత, కవిత, నవీన్, రాజు పాల్గొన్నారు.



108 వాహనాలను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుక్రవారం 108 102 వాహనాలను పరిశీలించారు వాటి పనితీరు అడిగి తెలుసుకున్నారు వాహనంలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు వాహనం ఎక్కి అందులో ఉన్న పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ పరేడ్ గ్రౌండ్లో అత్యవసర సేవలకు సిద్ధంగా ఉంచగా. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మన అత్యవసర 108 అంబులెన్స్ ని పర్యవేక్షించడం జరిగింది. అందులో ఉన్నటువంటి అత్యాధునిక పరికరాల యొక్క పనితీరు జిల్లాలో అందిస్తున్నటువంటి అత్యవసర సేవలను అడిగి తెలుసుకున్నారు భూపాలపల్లి నియోజకవర్గంలో అంబులెన్స్లని మొగుళ్లపల్లి శాయంపేట మండలాలకు కూడా అంబులెన్సను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 108 వాహనం జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ ఈఎంటి రాజేందర్ పాయిలెట్ విజయ్ సదానందం పాల్గొన్నారు

సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

పతాకావిష్కరణ గావించిన సంఘ అధ్యక్షులు సమ్మయ్య

నవతెలంగాణ -కోల్ బెల్ట్



సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి ఏరియా అధ్యక్షులు గుండేటి సమ్మయ్య డిమాండ్ చేశారు. 75 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రెడ్డి కాలనీ వినాయక మండపం వద్ద సమ్మయ్య పతాకావిష్కరణ చేశారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ పెన్షన్ 1998 ఒప్పందం ప్రకారముగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పెంచాల్సిన పెన్షన్ ఇంతవరకు పెంచడంలేదు, పెన్షన్ 50% పెంచి వెంటనే ఇవ్వాలని, విశ్రాంత కార్మికుల హెల్త్ కార్డు 8 లక్షల నుండి అధికారుల మాదిరిగా 25 లక్షలకు పెంచాలని, సింగరేణి హాస్పిటల్ లో నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలని , ఇన్ పేషెంట్ గా ఉంటే హెల్త్ కార్డు నుండి 40% రికవరీ వెంటనే నిలిపివేయాలని, జూలై 1, 2016 నుండి 20 లక్షలు గ్రాడ్యుటీ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి గిట్ల రాజిరెడ్డి, మాదుగుల సమ్మిరెడ్డి, బొట్ల స్వామి, ఆశాడపు రంగయ్య, సముద్రారెడ్డి, గాజర్ల కొమురయ్య , మారేపల్లి రామస్వామి, ఎం. రమేష్, తోట రాజయ్య, భీమయ్య ,పంతంగి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరించిన అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షుడు రత్నం అశోక్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



గణతంత్ర దినోత్సవాన్ని పురస్క రించుకొని శుక్రవారం భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడు రత్నం అశోక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రత్నం అశోక్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకునే కర్తవ్యం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ మామిడి మొండయ్య, గ్రామ ఉపసర్పంచ్ మామిండ్ల భాగ్యలక్ష్మి ఓంకార్, వార్డు మెంబర్లు , అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గుండ్ల భగత్, చిలువేరు హరికష్ణ, ఈర్ల సతీష్, పులిపాక భద్రయ్య, ఎర్రం రాజ్ కుమార్, గుండ్ల రంజిత్, బొట్ల వినయ్, గుండ్ల కళ్యాణ్, రత్నం రవి, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

అభివృద్ధి పథంలో భూపాలపల్లి...సర్వముకాభివద్ధికి ప్రత్యేక కృషి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లా అభివద్ధి పథంలో పయనిస్తుందని, సర్వముకాభివద్ధికి ప్రత్యేక కషి కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ వేడుకలకు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాలి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు వారిచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశమంత జాతి, కుల, మత, ప్రాంతాలకతీతంగా ఆనందోత్సాహాలతో జరుపుకునే జాతీయ పర్వదినమన్నారు. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రశంస పత్రాలను, మెడల్స్ ను అందజేశారు. జిల్లా గ్రామీణ అభివద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో మహిళా స్వశక్తి సంఘాల మహిళలకు 130 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు, కులాంతర వివాహాలు చేసుకున్న నాలుగు జంటలకు ప్రభుత్వం నుండి రెండు లక్షల రూపాయల ఆర్థికంగా సహాయం చెక్కులను అందించారు.

స్టేడియం ఆవరణలో జిల్లా గ్రామీణ అభివద్ధి శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, వైద్య ఆరోగ్యశాఖ వారు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను ప్రారంభించి పరిశీలించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని, జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే, జిల్లా అదనపు కలెక్టర్ కె. వెంకటేశ్వర్లు తో కలిసి టి.ఎస్.ఎస్ కళాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, ఆర్డీవో రమాదేవి,తో పాటు జిల్లా అధికారులు,కాటారం భూపాలపల్లి డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, ఇతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సమీకత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా అదనపు కలెక్టర్ కే. వెంకటేశ్వర్లు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ ,ఏ.వో మహేష్ తో పాటు పలువురు జిల్లా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో లిభూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అనంతరం పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్ , చల్ల రేణుక, కురిమిల రజిత శ్రీనివాస్, లతోపాటు కాంగ్రెస్ నాయకులు అప్పం కిషన్, క్యాథరాజు సాంబమూర్తి, బుర్ర కొమురయ్య, రాజేందర్, అంబాల శ్రీను, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్ట్ ప్రాంగణంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. దేశ పౌరులైన ప్రతి ఒక్కరు రాజ్యాంగ విలువలకు లోబడి జీవించాలని సూచించారు. భారత రాజ్యాంగం ఈ దేశ పౌరులందరి పవిత్ర గ్రంధం అని జడ్జి అన్నారు.

జిల్లా కోర్టు , అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన ఉద్యోగులు మరియు న్యాయవాదులకు జడ్జి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. పోలీసులు నిర్వహించిన గార్డ్ అఫ్ హానర్ ని ప్రధాన న్యాయమూర్తి స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. రామచంద్రా రావు , అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఏదులాపురం శ్రీనివాస్ , కార్యదర్శి పగడాల ఆనందరావు , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్ , చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీమతి అనితావాణి , సూపరింటెండెంట్లు రమేష్ , ఈశ్వర్ , సదానందం , కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ కార్యాలయంలో....

జడ్పి కార్యాలయంలో జెడ్పి సీఈవో విజయలక్ష్మి జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ చెక్కు శ్రీహర్షిని రాకేష్ వైస్ చైర్పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, జడ్పిటిసిలు పులి తిరుపతిరెడ్డి, గొర్రె సాగర్ జోరుగా సదయ్య లతోపాటు జెడ్పి కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయంలో....

జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ కే రమాదేవి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో...

భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కే అనిల్ కుమార్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



తహసిల్దార్ కార్యాలయంలో ...

భూపాలపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాస్ జండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

స్వాతంత్ర సమరయోధుల పోరాట స్ఫూర్తిని నింపాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

భవిష్యత్ తరాలకు స్వాతంత్ర సమరయోధుల పోరాట స్ఫూర్తిని నింపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా నూతన పోలీసు కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్పి కిరణ్ ఖరే ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... నాడు ఎందరో త్యాగధనుల ఫలితం, నేడు దేశ ప్రజలంతా స్వేచ్ఛ వాయువులు పిలుస్తూ 75వ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని, స్వాతంత్ర సమరయోధుల పోరాట స్ఫూర్తిని, వారి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎస్పి సూచించారు. ప్రజలకు చట్టం ప్రకారం పారదర్శకతతో ధనిక పేద అనే తేడా లేకుండా విధులు నిర్వర్తించాలని, ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని పోలీసులకు సూచించారు. జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అందరు బాగా పని చేస్తున్నారని, అదే ఉత్సాహంతో మరింత బాగా పనిచేసి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నరేష్ కుమార్, ఏ.ఆర్ అడిషనల్ ఎస్పి వి. శ్రీనివాస్, భూపాలపల్లి డిఎస్పి ఏ. రాములు. డిపిఓ ఏవో ఫర్హానా, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, డిపిఓ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రేగొండ : మండల వ్యాప్తంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ లక్ష్మీ రవి, పోలీస్ స్టేషన్లో ఎస్సై రవికుమార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు ఇప్ప కాయల నరసయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు అంకం రాజేందర్ బిజెపి ఆధ్వర్యంలో, రేగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నిషిధర్ రెడ్డి, అధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్ రామ్ ప్రసాద్, నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, బొట్ల థామస్, కొలెపాకసాంబయ్య గండి తిరుపతి పాల్గొన్నారు.

మహాదేవ్‌పూర్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్ నాథ్, తాసిల్దార్ కార్యాలయంలోతాసిల్దార్ లక్ష్మీరాజయ్య ఎస్‌టిఓ కార్యాలయంలో జీవన్ రెడ్డి, సహకార బ్యాంకు కార్యాలయంలో చైర్మన్ సల్ల తిరుపతిరెడ్డి, వ్యవసాయ కార్యాలయంలోఏడిఏ ఆర్కే శ్రీనివాస్, పోలీస్ స్టేషన్లో సీఐ కిరణ్ ఎస్ఐ ప్రసాద్, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలోఎఫ్ఆర్ఓ కమల, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ చంద్రశేఖర్, పంచాయతీరాజ్ కార్యాలయంలోసాయిలు , ఐకెపి కార్యాలయంలో ఏపీఓ రవీందర్, ఇరిగేషన్ కార్యాలయంలో ఈ తిరుపతిరావు, పశువుల ఆస్పత్రిలో డాక్టర్ మల్లేష్, బీసీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రతాప్, జీసీసీ కార్యాలయంలో మేనేజర్ హరిలాల్, గ్రామపంచాయతీ కార్యాలయంలోసర్పంచులు ఆయా పాఠశాల హెచ్ఎంలుజెండా ఆవిష్కరించారు.

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ శ్రీపతిబాపు జాతీయ జెండా ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ తో పాటు పంచాయతీ పాలకవర్గం సభ్యులు,స్థాయి సంఘాల కన్వీనర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

టేకుమట్ల : మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మంజుల, ఎంపీడీవో అనిత , పోలీస్ స్టేషన్లో ఎస్సై గట్ల సుధాకర్, మండల వ్యవసాయ కార్యాలయంలో ఏవో శ్రీనివాస్ రెడ్డి , ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, కాంగ్రెస్ పార్టీ, బి ఆర్ ఎస్ పార్టీ, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో











రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి, సర్పంచ్ పొలాల సరోత్తమ్ రెడ్డి, సునినీత రఘు పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి : మండలకేంద్రంలో 75 వ గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ కూడలి వద్ద సి ఎస్ ఐ మిషనరీ పాఠశాల, జెడ్పిహెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులు చేసిన దేశభక్తి గీతాల నత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సునీత, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి సుజాత సంజీవరెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై మాధవ్ గౌడ్, స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ధర్మారావు, ప్రభుత్వ హాస్పిటల్ లో డాక్టర్ నాగరాణి,ఎంజెపి పాఠశాలలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, మోడల్ స్కూల్ లో హైమావతి, కస్తూర్బాలో శైలజ, అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో,కార్యాలయల్లో, ప్రధానోపాధ్యాయులు,అధికారులు, వివిధ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు,ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

చిట్యాల : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకొని శుక్రవారం మండల వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖ అధికారులు, రాజకీయ పార్టీల నేతలు జాతీయజెండా ఆవిష్కరించి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో , 26వ గణతంత్ర వేడుకలు తాసిల్దార్ కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయంలో పోలీస్ స్టేషన్లో గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రధాన కూడలి వద్ద వివిధ పార్టీలకు చెందిన నాయకులు అధికారులు తమ కార్యాలయాలపై జెండాను ఆవిష్కరించి స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుమన్ ఎంపీడీవో రామయ్య ఎస్సై రమేష్, ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి ఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పూర్ణచందర్రావు ఎంపీటీసీ కట్కూరి పద్మా నరేందర్, ఎంపీటీసీ అనిల్ పార్టీ నాయకులు గూట్ల తిరుపతి, బుర్ర వెంకటేష్ గౌడ్, అరే పెళ్లి మల్లయ్య, సరిగిమ్ముల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం : మహా ముత్తారం మండల కేంద్రం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ జయశంకర్ జిల్లా లింగమల్ల శారద దుర్గయ్య ఎంపీపీ రత్నం సుభద్ర సడవలి, మహిళా మండల అధ్యక్షురాలు జాడీ కీర్తి, కోఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, రామోజీ, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ముక్కెర రాజమలు తధితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : మండల కేంద్రమైన తాడిచెర్లలోని తహశీల్దార్, మండల పరిషత్, కొయ్యూర్ పోలీస్ స్టేషన్,పిఏసిఎస్ కార్యాలయం,కొయ్యూర్ అటవీశాఖ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము,బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీ,అన్ని గ్రామ పంచాయతీల్లో, ప్రభుత్వ జూనియర్ కళాశాల,ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలలు, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్హర్ రావు,జెడ్పిటిసి కోమల, తహశీల్దార్ శ్రీనివాస్,ఎంపిడిఓ నరసింహమూర్తి,ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు,వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, జాతీయ మానవ హక్కుల సంఘం నాయకులు,సమాచార చట్టం రక్షణ వేదిక నాయకులు,వివిధ కుల సంఘాల నాయకులు, అధ్యాపకులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవా పతకాలు అందుకున్న అధికారులు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్


భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ దాడి మల్లయ్య ఉత్తమ సేవా పథకం అందుకున్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన 75వ గణతంత్ర వేడుకలలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా పథకం స్వీకరించారు. ఉత్తమ సేవా పథకం అందుకున్న మల్లయ్యకు పోలీసులు అభినందనలు తెలిపారు.




చిట్యాల : మండల ఎంపీడీవో రామయ్య మంగళవారం జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. మండలంలో ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న రామయ్య కు ఉత్తమ అవార్డు రావడం పట్ల పలువురు సంబంధిత అధికారులు ప్రశంసించారు.



గణపురం : గణపురం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై మచ్చ సాంబమూర్తి బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా ఎస్పీ కిరణ్ కారే కలెక్టర్ భవిష్ మిశ్రా చేతుల మీదుగా ఈ అవార్డు ను అందుకున్నారు



మహాదేవ్‌పూర్ : మండలంలోని అన్నారం గ్రామ పంచాయతీ సెక్రటరీ గా బేస్ట్ అఫ్ దా అవార్డు ను జిల్లా కలెక్టర్ భావేశ్ మిశ్రా చెతుల మిదుగ మహ్మద్ మంజూరు నావజోద్ అందుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచి ఎంపిటిసి కరోబార్ గ్రామస్తులు అభినందించారు



మల్హర్‌రావు : ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కాళేశ్వరం జోనల్ కమిటీ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్,ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ ఆధ్వర్యంలో ఎడ్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దావేరా సంధ్యారాణికి శుక్రవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఎస్ఎంసి కమిటీ శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వరూప బాపు, ఉపసర్పంచ్ రాజేశ్వరరావు,ఎస్ఎంసి చైర్మన్ అశోక్ , పాఠశాల ఉపాధ్యాయులు డబ్బ్యా అరుణ్ కుమార్ ,పంచాయతీ సెక్రెటరీ భాస్కర్ , వార్డు సభ్యులు ఆక్కినవెని రాధ శ్రీనివాస్, మెరుగు శ్రీనివాస్,మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, నాయకులు జంగిడి సమ్మయ పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వెంకటాపురం



ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను శుక్రవారం సిఐ బండారి కుమార్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో వెంకటాపురం, వాజేడు ఎస్సైలు ఆర్.అశోక్, వెంకటేశ్వర్లు, వెంకటాపురం, వాజేడు మండలాల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షులు చంద్రకళ, గౌరవ అధ్యక్షులు రాగం సాంబశివరావు, వలుస రమేష్, ప్రధాన కార్యదర్శి శోభన్ బాబు, ఉపాధ్యక్షులు మాటూరి సతీష్, కుప్ప సాంబశివరావు, బంధ రవి, బన్నీ చిట్యాల రవి, రంజిత్, అశోక్, వంకాయల రాము, చెన్నం రాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

మంత్రి సురేఖను కలిసిన మాజీ జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నెల్లికుదురు



హైదరాబాదులో అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను మర్యాదపూర్వకంగా కలిసిన బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపినట్లు కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మండల మాజీ జెడ్పిటిసి హెచ్.వెంకటేశ్వర్లుతెలిపారు. శుక్రవారం మంత్రికి తన బయోడేటాను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ సీట్ కోసం తమ వంతు సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు. కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేశానని, కాంగ్రెస్ చేపట్టిన ప్రతీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసేందుకు నా వంతు కృషి చేశానని అన్నారు. వరంగల్ పార్లమెంటు అభ్యర్థిగా అవకాశం ఇప్పించేందుకు సహకరించాలని కోరినట్లు తెలిపారు. వారితో పాటు కాంగ్రెస్ నాయకులు సట్ల యాకయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-నెల్లికుదురు



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిలు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సుమారు 30 రకాల క్రీడలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన శీలం భారతమ్మ లక్ష్మయ్య జ్ఞాపకార్థం శీలం సోమన్న ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి ప్లేట్లు టిఫిన్ బాక్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్ చంద్రశేఖర్ పుష్ప లీల శ్రీవాణి, భక్కి రెడ్డి పాల్గొన్నారు

ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమన్న అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కర్కాల గ్రామానికి చెందిన పసులాది రాజయ్య కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంచు సంతోష్, నకేరాకంటి కొమురయ్య, బొమ్మన బోయిన వెంకన్న, జలగం వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

ఆర్థిక సహకారం

నవతెలంగాణ-మరిపెడ



మండలంలోని ఎల్లంపేట గ్రామంలో మత్స్య సహకార సంఘం వారి ఆధ్వర్యంలో పెద్దమ్మగుడి ఆలయ నిర్మాణం చేపట్టారు. ఈగుడి నిర్మాణాన్ని సందర్శించడానికి వచ్చిన ఆకా చైర్మన్ మచ్చ శ్రీనివాస్ రావుకు ఎల్లంపేట మచ్చ పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు. ఆయన శాలువాతో ఘనంగా సన్మానించారు. వీరితో పాటు వచ్చిన ఎల్లంపేట గ్రామ సర్పంచ్ తాళ్ల పెల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ రఘురాం, పిఏసిఎయస్ వైస్ చైర్మన్ గండి మహేష్‌ని కూడా మత్స్యకారులు సన్మానించారు.అలాగే ఆలయ నిర్మాణం కోసం ఆకా చైర్మన్ మచ్చ శ్రీనివాస్‌రావు ఒక లక్ష 116 రూపాయలు గుడి నిర్మాణానికి విరాళాలుగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుడి కమిటీ చైర్మన్ గండి వెంకటేశ్వర్లు, మాజీ గ్రామ వైస్ ప్రెసిడెంట్ రాగం రమేష్, గండి పరమేష్, ఎల్లంపేట గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రెసిడెంట్ బత్తిం లక్ష్మణ్, మాజీ ప్రెసిడెంట్ గుడిసె పాపయ్య, మాజీ వైస్ ప్రెసిడెంట్ దుండి వీరన్న, ఆలయ కమిటీ చైర్మన్ బత్యం అశోక్, ఆలయ నిర్మాణ అకౌంటెంట్ కార్యదర్శి బొద్దు ఆంజనేయులు, గుడిసె శ్రీనివాసు, సభ్యులు బత్యం, సైదులు, బొద్దు సైదులు, బత్యం లింగన్న, భత్యం రమేష్, భక్తే ముత్తయ్య, బుస లింగన్న తదితర మత్స్య కార్మికులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పాలంపేట జీపీలో నిధుల గోల్ మాల్

- డీఎల్పీఓ తనిఖీతో వెలుగులోకి విస్తుపోయే నిజాలు

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామపంచాయతీలో జీపీ నిధులను అధికారులు, సర్పంచ్ కుమ్మక్కై దర్జాగా కాజేశారు. రామప్ప దేవాలయం చుట్టూ అభివృద్ధి పేరుతో కోటి రూపాయలకు పైగా స్వాహా చేశారు. శుక్రవారం డిఎల్‌పిఓ స్వరూప రాణి ఆకస్మిక తనిఖీతో పాలంపేట గ్రామపంచాయతీలో జరిగిన భారీ అక్రమాలు వెలుగు చూశాయి. రామప్పకు వచ్చే సందర్శకుల నుంచి పార్కింగ్ పేరుతో వసూలు చేసిన 44 లక్షల 5 వేల రూపాయలు, గ్రామంలో చేసిన అభివృద్ధి పనుల కోసం 60 లక్షల ఎనిమిదివేల 498 రూపాయలకు సంబంధించిన బుక్స్, ఎంబీరికార్డులు, మస్టర్లు, ఓచర్లు, చలాన్లు లేకపోవడంతో కోటి నాలుగు లక్షల 13వేల 498 రూపాయలకు నిధులు దుర్వినియోగ మయ్యాయని స్పష్టమవుతోంది. లెక్కలను, వాటికి సంబంధించిన రికార్డులను వారం రోజుల్లోగా చూపించాలని డిఎల్‌పిఓ ఆదేశించారు. వారం రోజుల్లో పూర్తి వివరాలతో సంజాయిషీ ఇవ్వకపోతే బాధ్యులైన ప్రతీ ఒక్కరిపై కేసులు నమోదు చేస్తామని డిఎల్పిఓ స్వరూప రాణి తెలిపారు.

జాతర పనులను తనిఖీ చేసిన మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు



మేడారం జాతర పనులను మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శబరిష్‌తో కలిసి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మేడారంలో జరుగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొదటగా విఐపి పార్కింగ్ స్థలాన్ని, ఆర్టీసీ బస్‌స్టాండ్, హరిత హెూటల్, జంపన్న వాగు స్నాన ఘటలు, స్థూపం రోడ్, కొత్తూరు సమీపంలోని మరుగుదొడ్ల పనులను పరిశీలించారు. అనంతరం కన్నెపల్లి గ్రామంలోని సారలమ్మ దేవాలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక పూజారి కాక రంజిత్ దేవాలయ సమీపం మరుగు దొడ్లు, త్రాగు నీరు, లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే సంబంధిత అధికారులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ ఈ నెల చివరిలోపు అధికారులు పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.శ్రీజ, దేవాదాయ శాఖ అధికారి రాజేంద్రర్, పంచాయతీ అధికారి వెంకయ్య, ఈఈ అజయ్ కుమార్, డిఎస్‌పి రవీందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

మెస్, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ


నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెండింగ్‌లో మెస్, కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని విద్యార్థులునిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులు మెస్, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల కాక అర్ధాకలితో విద్యను అభ్యసిస్తున్నారని వారు అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థుల పట్ల పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. వచ్చే ఎన్నికలలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంకి పట్టిన గతే ఈ ప్రజాప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పడుతుందని హెచ్చరించారు. మెస్, కాస్మోటిక్ ఛార్జీలు విడదల కోసం ఈ నెల 29న జరిగే ఛలో కలెక్టర్ రెట్ ముట్టడికి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాగటి రవితేజ, జిల్లా కమిటీ సభ్యులు మందపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మున్సిపల్ ఉద్యోగికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం గ్రామ శివారులో బస్సు, బైక్ ఢీ కొన్న రోడ్డు ప్రమాదంలో మరిపెడ మున్సిపల్ ఉద్యోగి పోలేపొంగు శ్రీనివాస్ రావుకు తీవ్ర గాయాల పాలైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శుక్రవారం బాధితుని భార్య పోలేపొంగు రమాదేవి తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం సీతంపేట గ్రామానికి చెందిన పోలెపొంగు శ్రీనివాసరావు మరిపెడ మున్సిపాలిటీలో బిల్‌కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. విధుల్లో భాగంగా ఈ నెల 23న తన ద్విచక్రవాహనంపై మరిపెడకు వస్తున్నాడు. ఈ క్రమంలో మండలంలోని పురుషోత్తమాయగూడెం సమీపంలో మరిపెడ మండలానికి చెందిన మాంటిస్సోరీ స్కూల్ బస్ బైక్ ముందు వెలుతున్న క్రమంలో స్కూల్ బస్ వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ సంఘటనలో రోడ్డుపై పడ్డ మున్సిపల్ ఉద్యోగి శ్రీనివాసరావుకు తలకు, చేయికి తీవ్ర గాయాలయ్యాయి. శ్రీనివాసరావు ఖమ్మం ప్రవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఎడమ చెయి మడికట్టు విరగడంతో పాటు తలలో రక్తం గడ్డకట్టినట్లు వైద్యులు చెప్పినట్ల బాధిడి కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రైవేటు పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆమె ఫిర్యాదులో కోరారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కలెక్టరేట్ కార్యాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యశ్వంతపూర్ ఎంపీయూపీఎస్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న బాలుడు విక్కీ తబలాను అద్భుతంగా వాయించాడు. అలాగే లింగాల ఘనపురం కేజీబీవీ విద్యార్థుల నృత్యం అలరించింది. అనంతరం జనగామకు చెందిన మైత్రేయ కూచిపూడి కళాక్షేత్రం చిన్నారు నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. పెంబర్తి ఎంజేపీటీబీసీ పాఠశాల, కళాశాలల, జనగామకు చెందిన ఏకశిలా ఉన్నత పాఠశాల, చంపక్ హిల్స్‌లోని న్యూ క్రియేషన్ ఉన్నత పాఠశాలల విద్యార్థుల నృత్యాలు అలరించాయి. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల సదనం విద్యార్థుల నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డీపీఓ వినోద్ కుమార్ ఆలపించిన అపురూపమైనదమ్మ ఆడజన్మ పాట ఎంతగానో ఆకట్టుకుంది. వెంట్రుకాలిజంతో జిల్లాకు చెందిన ఎస్టీటీ కొండా శ్రీను ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ సాంస్కృతిక సారథి బృందాలు ఆలపించిన పాటలు ఎంతో స్ఫూర్తిని నింపాయి. ఈ సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులను కలెక్టర్ శివలింగయ్య అభినందించారు.అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి.సుహాసిని, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, ఏవో రవీందర్, సీపీఓ ఇస్మాయిల్, ఆర్డీవో మురళీ కృష్ణ, డీఈవో రాము, డీఐఈఓ శ్రీనివాస్, డీడబ్ల్యూవో జె.జయంతి, డీసీఎస్‌వో రోజా రాణి, డీపీఓ వినోద్ కుమార్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

గార్ల : గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ స్వాతి బిందు, పోలీస్ స్టేషన్లలో ఎస్సై ఎన్ జినత్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్, సబ్‌స్టేషన్‌లో ఏఈ మహేందర్ బాబు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెంట్ చింత రమేష్, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మండల పరిధిలో పంచాయతీ కార్యాలయంలో సర్పంచులు టిడిపి, కాంగ్రెస్ కార్యాలయాలలో అ పార్టీల మండల అధ్యక్షులు జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా నిర్మల,సమత, విశ్వశాంతి విద్యాలయాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కె.శ్రీనివాస్, సర్పంచ్‌లు ఎన్.జ్యోతి, బి.భారతీ, బి.మోతీలాల్, బుజ్జి, ఎంపీటీసీలు య.వెంకట్ లాల్, డి.రాజకుమారి, డిటి సుధాకర్, ఏఈ కిషోర్ కుమార్, రామకృష్ణ, రజని, సజన్‌స్వరూప్, నౌషిన్, డి.కోటేశ్వరి, ముత్తమ్మ, వివిధ పార్టీల నాయకులు ధనియాల రామారావు, కందునూరి శ్రీనివాస్, గంగావత్ లక్ష్మణ్ నాయక్, శ్రీను, నాగేశ్వరరావు, మురళి తారక్, వై.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

గూడూరు : మండలంలోని భూపతిపేట ఎంపీ యుపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు రిటైర్డ్ ఉపాధ్యాయుడు సట్ల శారద వీరయ్య కుర్చీలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు గోపి, సర్పంచ్ ఆవుల కవిత అశోక్, పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన వెంకన్న ఉపాధ్యాయులు నీరజ, వసంత, రమేష్, మల్లారెడ్డి పాల్గొన్నారు. అదే విధంగా పాఠశాల మాజీ వైస్ చైర్మన్ ఆకుల సంతోష్, ఉప సర్పంచ్ రవి అంగన్వాడి టీచర్లు సుభద్ర, రజిని పాల్గొన్నారు.

కొమరం భీమ్ యూత్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

మట్వాడ గ్రామపంచాయతీ నీలవంచ గ్రామంలో కొమరం భీమ్ యూత్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయవాది వాసం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ విద్య ద్వారానే సమ సమాజ మార్పు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మద్దెల రమేష్, కొట్టెం రవి కొమరం భీమ్ యూత్ కోశాధికారి సోలం ప్రవీణ్, గేమ్స్ సెక్రెటరీ ఈసం సాయి, నీలవంచ గ్రామ దొర మూతి బుచ్చి రాములు, పటేల్ ఈసం సురేష్,గ్రామ పెద్దలు పూనేం సూరయ్య, మంగీలాల్, చందులాల్, కత్తుల నాగేష్, నేల్గొండ వెంకన్న, మద్దెల కాంతారావు, అంగన్వాడీ టీచర్ రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

గాంధీభవన్ గణతంత్ర వేడుకల్లో కత్తి స్వామి

హైదరాబాదులో గణతంత్ర దినోత్సవం కార్యక్రమంలో గూడూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి గాంధీభవన్లో గణతంత్ర వేడుకల భాగంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య నేతలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు పాషా పాల్గొన్నారు.

నెల్లికుదురు : తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కోడి చింతల రాజు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, ఎంపీడీవో శేషాద్రి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్, పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మార్సీ కార్యాలయంలో నెల్లికుదురు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు జీవన్, ఐకెపి వెలుగు కార్యాలయంలో ఏపీఎం వరదయ్య, ఎస్బిఐ బ్యాంక్‌లో ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ పర్వతం రాజేష్, కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్ రెడ్డి, జిల్లా నాయకుడు కాసం లక్ష్మారెడ్డి, స్థానిక గ్రామపంచాయతీలో సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, ఎంపీటీసీ వెన్నాకుల వాణి శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రత్నపురం యాకయ్య, స్థానిక వైద్యశాలను వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలో సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు సిబ్బందితో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి రహిమాన్, డిప్యూటీ తాసిల్దార్ తరంగిణి, బండారు పార్థసారథి, ఏఎస్ఐలు గుంటుక యాకన్న,కందునూరి వెంకన్న, సీఈఓ బందారపు యాదగిరి, ఉపాధ్యాయుడి లక్ష్మణ్, టిఆర్ఎస్ మండలాధ్యక్షుడు పొరపాటు వెంకటరెడ్డి, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా అవార్డు అందుకున్న ఎంపీడీవో శేషాద్రి

జిల్లా ఉత్తమ అవార్డులల్లో భాగంగా జిల్లా ఉత్తమ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న శేషాద్రికి ఉత్తమ అవార్డు లభించింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ అవార్డు నాకు రావడం మరింత బాధ్యత పెరిగిందన్నారు. అవార్డును జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర ఉత్సవాల్లో కలెక్టర్ అద్వైత్ కుమార్, జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ చేతుల మీదుగా శుక్రవారం స్వీకరించారు.

సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయుడు

నైనాల ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఏవి సంజీవరావు ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయుడు ఎం.రాజు విద్యార్థులతో కలిసి వేషధారణలో నృత్యం చేసి ఆకట్టుకున్నాడు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ ఏ.యాకలక్ష్మి మాజీ సర్పంచ్ యాక సాయిలు, మాజీ ఎస్ఎంసి చైర్మన్ ఆవుల సాయిమల్లు, పాఠశాల ఉపాధ్యాయులు ఎం.రాజు, డి.రాజశేఖర్, టీ.సమ రాజు, జి.రాజన్న, పి.జంపయ్య జి.వనజ, సిఆర్‌పి వీరాస్వామి, గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెద్దవంగర : తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వీరంగటి మహేందర్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎస్సై పిల్లల రాజు, మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం రమణాచారి, కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, బీఆర్ఎస్ కార్యాలయంలో మండలాధ్యక్షుడు ఈదురు ఐలయ్య, బీజేపీ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, పెద్దవంగర సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మీ రామచంద్రయ్య శర్మ, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : తాసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ సృజన్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ చంద్రకాంత్, మండల పశు వైద్యశాలలో డాక్టర్ రాజశేఖర్, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ గోంది దివాకర్‌లు జెండా ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలల విద్యార్థిలు మండల 103వ జాతీయ రహదారి వెంట చేసిన కోలాటం నృత్యాలు జాతీయ పతాకాలు చేతబట్టి చేపట్టిన ర్యాలీ పలువురిని అమితంగా ఆకర్షించాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ మమతలు ఉత్తమ అవార్డులను కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు.

వాజేడు : తహసీల్దార్ కార్యాలయం మండల ప్రజా పరిషత్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌లతో పాటు మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో విజయ, జడ్పిటిసి తల్లాడి పుష్పలత, ఎంపీపీ శ్యామల శారద, ఎస్సైలు సిహెచ్ వెంకటేశ్వరరావు, గొర్ల రమేష్‌తదితరులు పాల్గొన్నారు

మంగపేట : మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో ఎస్సై గోదరి రవికుమార్, అటవీశాఖ కార్యాలయంలో రేంజర్ షకీల్ పాషా, సహకార వ్యవసాయ సంఘంలో సిఈఓ జగన్నాథ రావు,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గూళ్ళ వెంకటయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో ఆలెటి సుదర్శన్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బైరి వీరస్వామిలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తోట రమేష్, మైల జయరామ్ రెడ్డి, చిట్టిమల్ల సమ్మయ్య, కుడుముల లక్ష్మీ నారాయణ,కోలగట్ల నరేష్ రెడ్డి, అయ్యోరి యానయ్య, పగిడిపల్లి వెంకటేశ్వర్లు,చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, కోడెల నరేష్ పాల్గొన్నారు.

తాడ్వాయి : మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ తోట రవీందర్, మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో పోరిక జై సింగ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ ఆఫీసర్లు రణదీర్, రంజిత్, ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం లకావత్ పద్మ, మండలంలోని 18 గ్రామపంచాయతీలో సర్పంచులు, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ రేగా కేశవరావు, కాటాపూర్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో హెచ్‌ఎం, యువజన సంఘాలు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్ జెండాను ఎగర వేశారు.

బయ్యారం : గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చేపూరి మౌనిక, రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ ఇమ్మానియల్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎఓ రాంజీ నాయక్, స్థానిక పోలీస్ స్టేషన్‌లో సి.ఐ బాబురావు, అటవీ శాఖ కార్యాలయంలో రేంజర్ సువర్చలా, సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ మూల మధూకర్ రెడ్డి, గ్రామ పంచాయతీలో సర్పంచ్ కోటమ్మ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ సెంటర్‌లో మహాత్మ గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షులు కంబాల ముసలయ్య జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది త్యాగాల పునాదుల మీద భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనసరి కోటమ్మ, జిల్లా కాంగ్రెస్ కార్యాదర్శి ములకూరి వీరారెడ్డి, ఉపసర్పంచ్ వీరబోయిన కవిత, మండల మహిళ అధ్యక్షురాలు తగిరి నిర్మల రెడ్డి, వార్డు మెంబర్లు తగిరి సత్తిరెడ్డి, పోతుగంటి సుమన్, ఏనుగుల కోటయ్య, సొసైటీ డైరెక్టర్ బందారు మల్లయ్య, భూక్యా రవి, బాష, సుద్దపల్లి నారాయణ రెడ్డి, సూరం వెంకట్ రెడ్డి, తాటి జనార్ధన్, కంకటి నారాయణ, కాకి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రామగిరి వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, మందటి వెంకటరెడ్డి, ఎరసంగి వీరేంకులు, మేకల రాజు, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సింగారం కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే గ్రామాల్లోని వెలికట్టే గుర్తురు కొమ్మనపల్లి తండా వెంకటాపురం తదితర గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, కొమ్మనపల్లి తండా సర్పంచ్ పాడిన రమేష్, వెంకటాపురం సర్పంచ్ శీలం లింగన్న గౌడ్, ఎలుకట్టే సర్పంచ్ పోసాని పుష్పలీల సంతోష్, గుంటూరు సర్పంచ్ మోత్యూరి రవీంద్ర చారి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండలంలోని అలింపూర్‌లో ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కించుకుని క్రీడా సామాగ్రిని ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్, సోదరుడు మొహమ్మద్ ఇక్బాల్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాదయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరెడ్ల బాల్రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జ్యోతి భాస్కర్, నజీర్, కనకయ్య కర్ణకర్ రెడ్డి, పరమేష్, ఉపాధ్యాయులు కోటి బాలకృష్ణ, నరసమ్మ, మంగ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వల్లూరు పద్మ వెంకటరెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో మహబూబ్ ఆలీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు చివరి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జెండా ఆవిష్కరణ చేస్తున్నామని మళ్లీ ఇలాంటి అవకాశం వస్తుందో రాదో అని కొంత అవేదనను వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మల్లయ్య, పగుడిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శిరీష మంగీలాల్, గుండంరాజుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సలీమా గంగన్న, గ్రామ సర్పంచ్‌లు జెండా ఆవిష్కరణ చేశారు.

మరిపెడ : విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన అధికారులకు రిపబ్లిక్ డే సందర్భంగా ప్రశంస పత్రాలతో పాటు అవార్డు అందజేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను, అవార్డులను అందుకున్నారు.అవార్డు అందుకున్న వారిలో మరిపెడ తాహాసిల్దార్ డి.సైదులు, మున్సిపల్ కమిషనర్ ఏ.రాజు, అదనపు ఎస్ఐ ఎస్.కె మౌలానా, ఎంపీఓ పూర్ణచందర్ రెడ్డి, అధికారులు సిబ్బంది ఉన్నారు.

ఇనుగుర్తి : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సూర్యనారాయణ, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల /కళాశాలలో ప్రిన్సిపాల్ బి.భాగ్యం జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో హెచ్‌ఎం రూపారాణి గ్రామాల్లో సర్పంచ్‌లు బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, యువకులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

గార్డెన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

మండల కేంద్రంలోని గార్డెన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథులుగా గాయత్రి గ్రానైట్స్ అధినేత బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వద్దిరాజు కిషన్ పాల్గొన్నారు. అనంతరం గార్డెన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి ప్రవీణ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండారి సదానందం, కోశాధికారి సింగిరెడ్డి హరీష్, ప్రధాన సారాధికారుడు బండారి నరేష్, ప్రధాన కోశాధికారి కొనుకటి నాగరాజు పాల్గొన్నారు.

ముస్లిం యూత్ అధ్వర్యంలో...

తొర్రూరు : తొర్రూరు జామ మస్జిద్ యందు ముస్లిం యూత్ అధ్వర్యంలో ముస్లిం ధార్మిక పండితులు ముఫ్తీ అశ్రఫ్ అలీ ఖాస్మి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన భారతదేశ రాజ్యాంగం అమలు జరిగిన గొప్ప రోజు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ జనరల్ సెక్రటరీ ఎండి మౌలానా పాష, ముస్లిం యూత్ అధ్యక్షులు షేక్ సలీం, మోయిన్, ఎండీ అబ్దుల్ రహీమ్, అజీమ్, మౌలాన, జాఫీరొద్దిన్, రఫీ, యూత్ సభ్యులు సాబేర్, బషీర్, వహీద్,వదుద్, కరీం, అబ్దుల్ హక్, అబ్దుల్ ఘని, రియాజ్ ముజహిడ్ తదితరుల పాల్గొన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆర్డీవో నరసింహారావుతో కలిసి తొర్రూరు డివిజన్ కేంద్రంలో రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మహాత్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే స్థానిక కోర్టులో న్యాయమూర్తి మత సరిత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డీఎస్పీ కార్యాలయంలో జి.వెంకటేశ్వర బాబు, పోలీస్ స్టేషన్లో సిఐ సత్యనారాయణతో కలిసి ఎస్సై జగదీష్, తాసిల్దార్ కార్యాలయంలో వినోద్ కుమార్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ పి.సరస్వతి, ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ భాస్కరరావు, వ్యవసాయ కార్యాలయంలో ఏవో కుమార్ యాదవ్, మిషన్ భగీరథ కార్యాలయంలో డిఈ శ్రీనివాసరావు జెండాను ఆవిష్కరించారు.

















గూడూరు : తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎమ్.అశోక్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రోజా రాణి, పోలీస్ స్టేషన్లో సిఐ పనిధర్, ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో సిఐ బిక్షపతి, ట్రెజరీ కార్యాలయంలో ఎస్టీవో రఫీ, అటవీ శాఖ డివిజన్ కార్యాలయంలో ఎఫ్‌డిఓ చంద్రశేఖర్, రేంజ్ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ సురేష్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో రాకేష్, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ చల్ల లింగారెడ్డి, కాంగ్రెస్ కార్యాలయంలో మండలాధ్యక్షులు చిట్టి వెంకన్న, వివిధ పార్టీల కార్యాలయాలలో బాధ్యులు, ప్రభుత్వ పాఠశాలలో ఆయా ప్రధానోపాధ్యాయులు, వివిధ గ్రామాల పంచాయతీల్లో ఘనంగా నిర్వహించారు.

జిల్లా ఉత్తమ అవార్డు అందుకున్న వైద్యాధికారి

విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన జిల్లా వైద్యశాఖలో ఉత్తమ వైద్యాధికారిగా తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వి.రాంబాబుకు జిల్లా ఉత్తమ వైద్యాధికారి అవార్డు జిల్లా ఉత్తమ ఆరోగ్య సహాయకురాలుగా కోయగూడెం మదనాపురం ఏఎన్‌ఎం బి.లిల్లి పుష్పలకు జిల్లా కేంద్రంలో కలెక్టర్ అద్విత్ సింగ్ కుమార్, ఎస్పీ సంగ్రామ్ సింగ్ పటేల్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

బరిగలపల్లిలో ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్...

ములుగు : బరిగాలోనిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తములకు ప్రశంస పత్రాలు

తాడ్వాయి : మండలంలో స్థానిక తాసిల్దార్ తోట రవీందర్, ఓటర్ నమోదులో బిఎల్‌ఓగా విశేష సేవలందించినందుకు, అంగన్వాడి కేంద్రాల్లో ఉత్తమ సేవలు అందించినందుకుగాను నార్లాపూర్ అంగన్వాడీ 2 సెంటర్ అంగన్వాడి టీచర్ ఊకే అనసూర్యలకు జిల్లా కేంద్రంలో కలెక్టర్ జిల్లా ఇలా త్రిపాఠి, జిల్లా అధికారులు అందజేశారు.

మరిపెడ : మండలంలోని 44 గ్రామ పంచాయతీల పరిధిలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు సింధూర రవి, ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారద రవీందర్ నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, మాజీ సర్పంచ్ రామ్ లాల్, మున్సిపల్ కమిషనర్ ఏ.రాజు, తాహాసిల్దార్ డి.సైదులు, ఎంపీడీవో కే.ధనసింగ్, ఏడిఏ శోభన్ బాబు, ఏవో వీరా సింగ్, ఉప కోశాధికారి నవీన్ కుమార్, సిడిపిఓ శిరీష, అధికారులు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జీడబ్ల్యూఎంసీ డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్‌కు అవార్డు

నవతెలంగాణ-కాజీపేట



75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాజీపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న గొడిశాల రవీందర్ ఉత్తమ అధికారిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. శుక్రవారం హనుమకొండ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కొద్దికాలంలో ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేస్తూ, ప్రజాసమస్యల పరిష్కారంలో అత్యుత్తమ సేవలందించి ఆదర్శంగా నిలిచిన డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్‌ను కలెక్టర్ సిక్తాపట్నాయక్, వరంగల్ సీపీ అంబర్‌కిషోర్‌ఝా, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషాలు అభినందించారు. ఈ సందర్భంగా డీసీ రవీందర్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ప్రోత్సాహం, కాజీపేట సర్కిల్ అధికారులు, సిబ్బంది సహకారంతో అవార్డు సాధ్యమైందని చాలాసంతోషంగా ఉందన్నారు.

చదువుకున్న పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ

నవతెలంగాణ-హన్మకొండ



తాము చదువుకున్న ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థులు కంప్యూటర్ బహుకరించారు. హనుమ కొండ న్యూ శాయంపేట (జాగీర్) ప్రాథమికోన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 1994-1995 సంవత్సరపు 10వ తరగతి విద్యార్థులు శుక్రవారం హెచ్ఎం సమక్షంలో పాఠశాలకు కంప్యూటర్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాచమల్ల రాజు, కుసుమ శ్యాంసుందర్, రాము, నెలకంటి కుమారస్వామి, బొల్లిన రాజేష్, నర్మేటి రమేష్, గంద్రతి యాదగిరి, కోడమ్ మహేష్ సింగారపు, విజయ్, బద్రి,దోమల అరుణ, కనుకుంట్ల ప్రేమావతి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

75వ గణతంత్ర వేడుకలను శుక్రవారం కాశిబుగ్గ, ఎన్టీఆర్ నగర్, ఏనుమాముల, పైడిపల్లి, ఎల్బీనగర్, దేశాయిపేట, తదితర ప్రాంతాలలో ఘనంగా జరుపుకున్నారు. 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర వేడుకలకు ప్రముఖ వ్యాపారవేత్త బబ్బుల వెంకటేశ్వర్లు హాజరై జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిట్ట నగేష్, ఈర్ల రాజేందర్, కొత్తపల్లి యాదగిరి, అడుప మహేష్, ఆర్యూర్ కుమార్, కొమ్ము కుమార్, తదితరులు పాల్గొన్నారు. సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దిడ్డి శ్రావణ్ కుమార్ జెండా ఆవిష్కరించి, సిబ్బందికి ప్రశంస పత్రాలు అందించారు. కార్యక్రమంలో వైద్యులు అజిత్ మొహమ్మద్, పోలా నటరాజ్, దినేష్, తిరుపతి రెడ్డి, బందెల మోహన్ రావు, నవీన్, తదితరులు పాల్గొన్నారు. బీఎస్పీ కార్యాలయంలో మంద శ్యామ్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జన్ను అనిల్, రాజేశ్వరి పుష్పిత లయ నాగరాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు. 13వ డివిజన్ లో బోట్ల ప్రసాద్ ఆధ్వర్యంలో నజరత్ పూర్, ఎంహెచ్ నగర్ లలో జరిగిన గణతంత్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అయుబ్ హాజరై జెండా ఆవిష్కరించారు. 20వ డివిజన్ పద్మశాలి కమ్యూనిటీ హాల్ లో జరిగిన వేడుకలకు పద్మశాలి సేవా సంఘం ట్రస్టు సభ్యుడు, ప్రముఖ న్యాయవాది మార్గం వీరస్వామి హాజరై జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో గోరంటాల రాజు, ఆకేన వెంకటేశ్వర్లు, గాదె ప్రభాకర్, సారంగపాణి పాల్గొన్నారు. 3వ డివిజన్ పైడిపల్లి మధ్యగూడెం కమిటీ హాల్ వద్ద జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు జన్ను సుధాకర్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జన్ను అరుణాకర్, బిక్షపతి, సుధాకర్, రంజిత్, కరుణాకర్, పాల్గొన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకలలో అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న అమరుల త్యాగాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో కటకం పెంటయ్య, మొగిలి చంద్రమౌళి, మాడూరి వేద ప్రకాష్, సాగర్ల శ్రీనివాస్, అల్లే సంపత్ పాల్గొన్నారు. కాశిబుగ్గ ప్రధాన కూడలి వద్ద జరిగిన గణతంత్ర వేడుకలలో బిజెపి సీనియర్ నాయకుడు సముద్రాల పరమేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కందుకూరి శ్రీనివాస్, మార్టిన్ లూథర్, కోట సతీష్, కోమాకుల నాగరాజు, శ్రీనివాస్, మురళీకష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

నెక్కొండ : మండలంలో 69వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ రాజకుమార్, మండల పరిషత్ లో ఎంపీపీ రమేష్, గ్రామపంచాయతీలో సర్పంచ్ యమున రంజిత్ రెడ్డి,సొసైటీలో చైర్మన్ మారం రాము, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో నాగరాజు మార్కెట్లో కార్యదర్శి కష్ణ మీనన్ రావు,ఎంఆర్సి లో ఎంఈఓ రత్న మాల, పశువైద్య కేంద్రంలో వైద్యాధికారి మమత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, మెరుగు సంఘం వద్ద మేరు సంఘం జిల్లా అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో జెండా ఆవిష్కరణలు చేశారు. గౌతమి విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు, పిరమిడ్ల విద్యార్థుల వేషధారణలో అలరించాయి. విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవంతోపాటు సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపల్ డాక్టర్ ప్రణయ్ కుమార్, ఉపాధ్యాయురాలు దీప్తితో కలిసి విద్యార్థులు మొక్కలు నాటారు. ఆదర్శ పాఠశాలలో చదివిన విద్యార్థుల గుర్తుగా మొక్కలు నాటినట్లు ప్రిన్సిపాల్ చెప్పారు.

కోర్టు ఆవరణంలో గణతంత్ర వేడుకలు

నర్సంపేట : కోర్టు ఆవరణంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి శిరీష జాతీయ జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు పుట్టపాక రవి, కార్యదర్శి సిలువేరు కిరణ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు పింగిళి మాధవరావు, తండా సారంగపాణి, కొడిదెల సంజయ్ కుమార్, షేక్ రెహముద్దిన్, దొంతి సాంబయ్య మోటూరి రవి, నారగోని రమేష్, అంబటి రాజ్‌కుమార్, బొట్ల పవన్, గూళ్ల ప్రభాకర్, ఠాకూర్ సునిత, ద్యాసం రంగనాథ్ స్వామి, కంసాని అశోక్, సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పండుగ శ్రీనివాస్ తదితర న్యాయవాదులు, పోలీసు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : రిపబ్లిక్ డే దినోత్సవం పురస్కరించుకొని, సర్కిల్ కార్యాలయంలో సిఐ ప్రవీణ్ కుమార్, పోలీస్ స్టేషన్లో ఎస్సై గోదారి రాజకుమార్, ఎంపీ తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ భద్రునాయక్, ఎంపీడీవో కార్యాలయంలో, ఎంపీడీవో తూర్పాటి సునీత, విశాల సహకార సంఘం లో సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, ఆటో యూనియన్ లో అధ్యక్షులు లోకిని తిరుపతి, సిపిఎం కార్మికుల సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి వేడుకలను జరుపుకున్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో ...

మండల కేంద్రంలోని నాగుల చెరువు కట్ట సుందరయ్య నగర్ కాలనీ లో జెండా ఆవిష్కరణ రాష్ట్ర కమిటీ గు మ్మడి రాజుల రాము లు, మరియు రాష్ట్ర కమిటీ మెంబర్ అంబాల సరూప, జిల్లా కమిటీ మెంబర్ లోకి స్వరూప, మండల అధ్యక్షురాలు అంబాల మమత, దుం పేటి అరుణ ,సుందరయ్య నగర్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

అందరిలో సహాయ దృక్పథం ఉండాలి

చెన్నారావుపేట : సమాజంలో సాటి మనిషికి సహాయం చేయాలని మానవ దక్పథం ప్రతి ఒక్కరిలో కలిగి ఉండాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం జయ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఉప్పరపల్లి హైస్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించిన క్రీడోత్సవాలలో గెలుపొందిన విద్యార్థులకు మహమ్మద్ హఫీజ్ తాను చదివిన పాఠశాలలోని విద్యార్థులకు సేవా దక్పథంతో కన్నతండ్రి మహమ్మద్ అంకుస్ అలీ జ్ఞాపకార్థం 20వేల రూ బహుమతులను అందజేయడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి ,ఎంపీటీసీ విజయేందర్ రెడ్డి, పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ కాసాని రవి, అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ భాషుమియా పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత,శశిధర్, సంతోష్ కుమార్, మమత, సుందర్, మురళి,పిఈటి రవీందర్, మోహన్ రావు, కష్ణ, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు పిన్నింటి బాలాజీ రావు తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ : ఎందరో మహానుభావుల కషితో ఏర్పడిన భారత రాజ్యాంగం పరిరక్షణకు కషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు కోరారు. హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత సిపిఐ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు మునిగాల



బిక్షపతి,మాలోతు శంకర్,నెట్టెం నారాయణ, కొంగర రామ్ చంద్రారెడ్డి, కండె నర్సయ్య, రమేష్ దేవా,అంబి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ భవన్ ఎమ్మెల్యే నాయిని ...

హనుమకొండ చౌరస్తా : 75 వ గణతంత్ర వేడుకలను హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి జాతీయ పతాకాన్నిఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, సిరిసిల్ల రాజయ్య, మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పోరేటర్లు వేముల శ్రీనివాస్, మామిండ్ల రాజయ్య, పోతుల శ్రీమాన్, చీకటి శారద ఆనంద్, నెక్కొండ కల్పనా కిషన్, టి.పి.సి.సి ఎస్.సి. డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి ఎం.పి. ఆనంద్, నాయకులు బొజ్జ సమ్మయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఏకశిల హై స్కూల్ లో....

భారత గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ఈ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని హన్మకొండ కె.యు.సి. రోడ్ లోని ఏకశిల హై స్కూల్ లో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో ఏకశిల హైస్కూల్ ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, జాతీయ జెండాను ఎగురవేసి, జెండాకు గౌరవ వందనం చేశారు. ముఖ్యంగా చిన్నారులు వివిధ జాతీయనాయకుల వేషాధారణతో ముస్తాబై రావడం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ తిరుపతి రెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ, ఎందరో త్యాగధనుల కషి ఫలితంగా మన భారతదేశాన్ని సాధించుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

విద్యార్థులకు బహుమతులు అందజేత ...

భీమారం ఎంపీఎస్, జెడ్పీఎస్ఎస్‌లో 75 గణతంత్ర దినోత్సవం సందర్భంగా భీమారం గవర్నమెంట్ స్కూల్ లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు రాహుల్,చేరణ్ శేషు,అరుణ్,భానుశెంకర్,రాజు దివ్యాంగుల ఓట్లు వేసేందుకు సహకరించడంతో వారికి సంగాల ప్రేమ్‌కుమార్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రాధనోపాధ్యాలు ఆర్ శ్యామ్ కుమార్, ఉపాధ్యాయులు శ్రీదేవి, సమ్యుక్త దేవి, చేరాలు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ని బాలజ్యోతి పాఠశాల నందు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు కాకతీయ యూనివర్సిటీ ఇన్స్పెక్టర్ అబ్బయ్య అలాగే ఎస్సైసురేష్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరైనారు జెండా ఆవిష్కరణ చేశారు. మార్కరాజు,అటిగం ప్రదీప్ గౌడ్, మీసాల విజయ్,57వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు అలాగే విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. 55వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంఘాల ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐ అబ్బయ్య, బూర సారంగపాణి, సంగాల ఇర్మియా, చిట్టిబాబు ప్రదీప్ గౌడ్, డిజె సుమన్, సంగాల నవీన్, బూర రాజేందర్, శరత్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అంజద్ ప్రశాంత్, చింటు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాలతో భారీ ర్యాలీ

75 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ పోచమైదన్ నుండి, ములుగు రోడ్డు జంక్షన్, హనుమకొండ చౌరస్తా మీదుగా అంబేద్కర్ జంక్షన్ వరకు భారీ పాదయాత్రతో ర్యాలీ నిర్వహించడం జరిగింది.వరంగల్ మాజీ కార్పొరేటర్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తెలంగాణా ఉద్యమకారుడు బోడ అన్నయ్ డిన్న ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర ర్యాలీని జాతీయ జెండాలతో నిర్వహించారు.ర్యాలీ అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ కి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో చెరుకు అశోక్, సందీప్, ఇక్బాల్, శంకర్, కుర్షిత్, నసీం కన్నయ్య సందీప్, తెలంగాణ ఉద్యమకారులు విద్యార్థి నాయకులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యువకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పరకాల పట్టణంలో ...

పరకాల : గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు .అనంతరం వారు మాట్లాడుతూ 75 వ గణతంత్ర వేడుకలను జరుపుకోవడం ఎంతో శుభదాయకమని అన్నారు. రాజ్యాంగ నిర్మాత సష్టికర్తలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,మహాత్మా గాంధీ లను ప్రతి దినం స్మరించుకోవాల్సిన ఆవశ్యకత మనపై ఉందన్నారు. అనంతరం పట్టణంలోని స్థానిక విద్యాలయ పాఠశాల విద్యార్థుల స్థానిక క్యాంపు కార్యాలయం చేరుకొని పరేడ్ నిర్వహించడంతో విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా పలు సమస్యలపై స్థానిక ప్రజలు క్యాంపు కార్యాలయం చేరుకోవడంతో వారి సమస్యల పరిష్కారానికి వినతి పత్రాలను దగ్గర నుండి తీసుకొని పరిష్కరించేలా కషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కటుకూరి దేవేందర్ రెడ్డి, కోయడ శ్రీనివాస్, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, మచ్చ సుమన్, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని స్థానిక అమరధామంలో స్థానిక మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు జాతీయ జెండా వేడుకలను ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ కిషోర్‌కుమార్, రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్‌డీవో శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మడికొండ శీను జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ మన దేశ సంస్కతి ప్రాధాన్యత గురించి, ప్రస్తుత రాజకీయ ప్రాధాన్యతను వివరించారు.

దామెర : మండలంలోని ఓగ్లాపూర్, ఊరుగొండ, దుర్గంపేట ,దమ్మన్నపేట, వెంకటాపూర్, పసరుగొండ, సింగరాజుపల్లి మొదలైన అన్ని గ్రామాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. దామెర ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో జ్యోతి వరలక్ష్మి దేవి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వరావు పోలీస్ స్టేషన్లో ఎస్సై కొంక అశోక్ మువ్వన్నెల జాతీయ జెండాలను ఆవిష్కరించారు. దామెర గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి నరేష్ జెండా ని ఆవిష్కరించారు అనంతరం సీట్లను పండ్లను పంపిణీ చేశారు .శ్రీరామ్ పౌండేషన్ ఆధ్వర్యంలో దామెర జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల లో పులుకుర్తి ప్రభుత్వ పాఠశాల లోను ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఫౌండేషన్ చైర్మన్ గురజాల శ్రీరామ్ రెడ్డి బహుమతులను ప్రధానం చేశారు.

ఐనవోలు : గణతంత్ర దినోత్సవ సందర్భంగా శ్రీమల్లికార్జున స్వామి దేవస్థానం ఆవరణలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన



అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ వేద పారాయణ దారులు, పురుషోత్తం శర్మ విక్రాంత్ వినాయక్ జ్యోషి,అర్చకులు నరేష్ శర్మ,ఒగ్గు పూజారులు,నాయి బ్రహ్మణులు, సిబ్బంది పాల్గొన్నారు. కొండపర్తి గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ కట్కూరి రాజమణి బెన్‌సన్ జెండా ఆవిష్కరించారు. నందనం లో 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నందనం సొసైటీలో జాతీయ పాతకాన్ని ఆవిష్కరించిన సొసైటీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్రావు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వెంకటాపురం ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ వాస్తవ్యులు పిండి రవీందర్ పాఠశాలకు క్రికెట్ కిట్, షటిల్ కిట్, క్యారం సెట్, చేస్ విరాళం అందించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుతులు అందచేశారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎనమిది మందికి లోకేష్వర్ రెడ్డి, చైతన్య, హర్షవర్ధన్ చరణ్, వినయి, అర్చన, హసినిక, రమ్యకు వెయ్యి చొప్పున నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భ ముగా పిండి రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగాచదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని అన్నారు. మరొక అతిథి కోయ్యాడ భాస్కర్ విద్యార్థులను ప్రేరణ కలిగేలా మాట్లాడారు. విద్యార్థులందరికీ హజరయిన తల్లిదండ్రులకు స్వీట్స్ అందజేశారు. ప్రధానోపాధ్యాయులు డాక్టర్ తాళ్లపల్లి రమేష్ పాఠశాలకు అన్నివిధాల ఆర్థికంగా సహకరించిన దాతలు పిండి సంతోష్ సాహితీ, ప్రణయ్ ప్రసూన, కోయ్యాడ రాజేష్ మేఘన, వారి స్నేహితులు, కుటుంబ సభ్యులకు అలాగే మాల్ ఆఫ్ ఇండియా, ఎస్ ఆర్ కె సిస్టమ్స్, బావర్చి ఇండియన్ క్యూజిన్ (నేపర్విల్లే, అమెరికా) కు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోకే రేణుక శ్రీనివాస్, పిండి స్నేహితులు మోడెమ్ సాంబరాజు, పురాప్రముఖు లు పాల్గొన్నారు.

ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ...

సుబేదారి : హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బన్న ఐలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్‌సీసీ, విద్యార్థుల జాతీయ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రపంచంలోకెల్లా భారత రాజ్యాంగానికి ఎంతో విశిష్టత ఉందని. భారత రాజ్యాంగం ప్రజల సామాజిక ఆర్థిక సమానత్వానికి మార్గదర్శకంగా ఉపయోగపడుతుందని. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన రాజ్యాంగాన్ని భారతదేశ పౌరులందరికీ గౌరవించాలన్నారు. అనంతరం ఎన్సిసి ,ఎన్ఎస్ఎస్, క్రీడా రంగాలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సహాయక రిజిస్ట్రార్ సరళ దేవి, విశ్రాంతి ఆచార్యులు జయ చందర్, డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్. ఏటిబిటి ప్రసాద్ కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు టీఎన్జీవోస్ భవన్‌లో ఘనంగా జరిగినవి. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్,కోశాధికారి పనికెల రాజేష్, శ్యాంసుందర్, కత్తి రమేష్, భూక్యా రాము నాయక్, సారంగపాణి, మోయిజ్, లక్ష్మీప్రసాద్, లక్ష్మణరావు, సర్వర్ హుస్సేన్, సురేష్,రాజమౌళి,రాజేష్ ఖన్నా , శ్రీనివాస్, భరత్, అనూప్, భగవాన్ రెడ్డి, శ్రీకళ, సుధాకర్, ప్రణయ్, మల్లేశం, పైడి రాజు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేటలో : మండల పరిధిలోని 24 గ్రామాలలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సుభాషిని, ఎంపీడీవో కార్యాలయంలో సూపరిండెంట్ అనురాధ, పోలీస్ స్టేషన్ లో సిఐ మల్లేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సాయి కష్ణ, శాయంపేట రైతు వేదికలో ఏవో గంగా జమున, పశు వైద్యశాలలో డాక్టర్ సునీల్, చేనేత సొసైటీలో చైర్మన్ మామిడి శంకర్ లింగం, పిఎసిఎస్ లో చైర్మన్ కుసుమ శరత్, గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేశారు. నవోదయ పాఠశాల విద్యార్థులు గ్రామంలోని ప్రధాన వీధులలో ర్యాలీని నిర్వహించారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని హెచ్ఎం వనం వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యగిరి స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండలంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటిగా తాసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో జగన్మోహన్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో సీఐ రవిరాజు, 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగరేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, జెడ్పిటిసి కక్కేర్ల రాధిక రాజు, వైస్ ఎంపిపి రేవూరి సుధాకర్ రెడ్డి, బీసీలు వర్షం వరుణ్ గాంధీ, భయ్య రామరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, కో ఆప్షన్ నెంబర్ ఎండి అంకుష్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సంజీవరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, బొల్లోజు కుమారస్వామి, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలో వివిధ గ్రామ సర్పంచులు గ్రామపంచాయతీ కార్యాలయంలో, ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ ప్రభాకర్ గౌడ్, సొసైటీ డైరెక్టర్లు రేవూరి జయపాల్ రెడ్డి,బూర రాజేందర్,దుగ్యాల శ్రీనివాస్, పరికి పుష్ప, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, కాంగ్రెస్ జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజ్, అల్వాల రవి,సీఈఓ, సురేష్, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. 75 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ జాతీయ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. అనంతరం సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏ సిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, కిసాన్ మండల అధ్యక్షుడు రేవూరి జయపాల్ రెడ్డి మైనారిటీ మండల అధ్యక్షుడు ఎండి కాజా, బరుపట్ల కిరీటి, తనుగుల సందీప్, బయ్య రాజు,తిరుపతి, అల్వాల రవి ఎర్ర శివారెడ్డి, పల్లె ప్రసాద్, కళింగ రాజు తదితరులు పాల్గొన్నారు.



















డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు

నవతెలంగాణ-హసన్‌పర్తి



డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎర్రగట్టుగుట్ట దగ్గర రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండాను డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్ ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని పౌరులు, ప్రజల హక్కుల కోసం భారత రాజ్యాంగంలో పొందపరచిన హక్కులను అధికారంలో ఉన్న బిజెపి విస్మరిస్తుందన్నారు. దేశంలో ఇప్పటికే కొనసాగుతున్న ఆర్థిక అసమానతలు, వివక్షతకు వ్యతిరేకంగా వాటిని నిర్మించాలన్నారు. రాజ్యాంగంలో పొందు పరిచిన విధానాలను అమలు చేయకుండా ప్రజా వ్యతిరేక చట్టాలను బీజేపీ అమలు చేసే కుట్ర చేస్తుందన్నారు. దాన్ని నేటి యువత ఎదుర్కొని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వేలు సుమన్, మండల కమిటీ సభ్యుడు శ్రీరామోజు తిరుపతి, మహమ్మద్ షబ్బీర్, వేలు, సన్నీ, ఏసుపాదం, వెంకటేశ్వర్లు, రమేష్ పాల్గొన్నారు.

పంతిని వీవోఏ కోదాటి మంజులకు ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ జిల్లా అయినవోలులో గల శ్రీరామ్ గ్రామైక్య సంఘం వివో ఏ మంజుల 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఉత్తమ వివో అవార్డును ప్రధానం చేశారు. మంజుల మహిళా సంఘాల సభ్యులను ఆర్థికంగా సామాజికంగా చైతన్యవంతం చేసి పేద మహిళలకు మెరుగైన సేవలు అందించారు. ఆమె సేవలను గుర్తించిన డిఆర్డిఏ జిల్లా అధికారులు ఉత్తమ వివో ఏ అవార్డుకు ఎంపిక చేసి ప్రధానం చేశారు ఉత్తమ అవార్డు గ్రహీత కోదాటి మంజులను స్థానిక సర్పంచ్ కర్మిండ్ల ప్రేమలత పూర్ణచందర్‌రావు, ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు, ఏపీఎం రాజకుమార్, సీసీ మోహన్ బాబులు అభినందించి మరింత బాధ్యతగా పనిచేస్తూ ఆదర్శంగా నిలవాలన్నారు.

వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం







నవతెలంగాణ-వరంగల్

75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నగరంలో వాడవాడలా త్రివర్ణ పతాకం ప్రభుత్వ కార్యాలయాలు, కష్ణవేణి టాలెంట్ స్కూల్, గోల్డెన్ కిడ్స్, వంటి ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. పాఠశాల విద్యార్థులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఐదు రోజుల ముందు నుండే విద్యార్థులకు ఆటల పోటీలో నిర్వహించి గెలిచిన విద్యార్థులకు పాఠ శాల యాజమాన్యం బహుమతులు ప్రధానం చేశారు. అదేవిధంగా 22వ డివిజన్ కార్పొరేటర్ బసవరాజ్ కుమార స్వామి పలు ప్రాంతాల్లో జాతీయ జెండా ఆవి ష్కరించారు. 23 వ డివిజన్ లో గోపాలస్వామి గుడి ఆటో యూనియన్ వద్ద, తుమ్మల కుంట ఆటోనగర్, 80 ఫీట్ల రోడ్ అమరుల సూపంవద్ద, గిర్మాజీపేట హైస్కూల్ కొత్త వాడ వివిధ వీధుల్లో 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారా యణ జాతీయ జెండాను ఎగర వేశారు. ఈ సందర్భంగా అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలపారు. ఈ కార్యక్రమం లో వేల్పుల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

నవయుగ హై స్కూల్లో...

ఎన్‌జీవోస్ కాలనీ : హన్మకొండ ఎన్‌జీవోస్ కాలనీలోని నవయుగ హై స్కూల్లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భం గా పాఠశాల చైర్మన్ గోపు లింగారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో చిన్నారులు వివిధ వేశాధారణలో ఉత్సాహంగా పాల్గొని ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాలలో స్వీట్స్ పంపిణీ చేశారు.

ఏకశిలా డిజి స్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మట్టెవాడ : ఏకశిల డిజి స్కూల్, శివనగర్, వరంగల్‌లో 75 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి చేతుల మీదుగా పతాక ఆవిష్కరణ చేసినారు. నాలుగు రోజులుగా జరిగిన స్పోర్ట్ ఫెస్ట్‌లో తమ ప్రతిభను చూపి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ లవ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆర్ఎన్టి రోడ్ లోని వైశ్య భవన్ లో జరిగిన రిపబ్లిక్ డే లో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వతంత్ర ఉద్యమ పురుషుల త్యాగాలను కొనియాడిన ఆయన స్వతంత్రం కోసం పోరాడిన మహనీయులను ఎప్పుడూ మర్చిపోవద్దు ని అన్నారు. ఈ కార్యక్రమంలో తోపునూరి వీరన్న, వీరమల్లయ్య, వీరభద్రయ్య, నాగరాజు, కొండూరు శివప్రసాద్, ఐత ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తే జిల్లాకు ప్రథమస్థానం

75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా టీఎన్జీవో వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజ్జల రామకష్ణ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ నాయకులు వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రవిణ్యను సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తమ బాధ్యతలను విధులను సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్రంలో వరంగల్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, గద్దల రాజు, సిటీ యూనిట్ కార్యదర్శి మధుచంద్ర, సత్యనారాయణ, సతీష్, గంగాధర్, మురళి యాదవ్, బియబాని, కుమారస్వామి, భరత్, రవికుమార్, సతీష్, స్వప్న తదితరు ఉద్యోగులు పాల్గొన్నారు.

గ్రేటర్ వరంగల్ స్వర్ణకార సంఘం అధ్యక్షులు సూ రోజు రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కట్ట రాజేందర్ ల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం విశ్వకర్మవీధిలో ఘనంగా నిర్వహించారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను అధ్యక్ష, కార్యదర్శులు ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతలను రాజ్యాంగం అమలులోకి వచ్చిన తీరుని స్వర్ణకారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు విశ్వకర్మ వసతి భవన ట్రస్ట్ కమిటీ గ్రేటర్ వరంగల్ స్వర్ణకార సంఘం మాజీ సీనియర్ నాయకులు ములుగు రోడ్డు వికెట్ ట్రస్ట్ కమిటీ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

భీమదేవరపల్లి : గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం మండలంలో ఘనంగా జరిగాయి. ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి అండ్ మార్కెటింగ్ సొసైటీ ఎదుట అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, సహకార జెండాను జనరల్ మేనేజర్ మార్పాటి రాంరెడ్డి, ముల్కనూరు మహిళా సహకార డైరీ ఎదుట అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ, సహకార జెండాను జనరల్ మేనేజర్ మార్పాటి భాస్కర్ రెడ్డి, రెవెన్యూ కార్యాలయం ఎదుట తాసిల్దార్ ప్రవీణ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీవో భాస్కర్, వ్యవసాయ శాఖ ఎదుట ఏవో అప్జల్, ఎంఆర్సీ ఎదుట ఎంఈఓ వెంకటేశ్వరరావు, పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్ఐ సాయిబాబు, ఐకెపి కార్యాలయం ఎదుట ఏపీఎం దేవానందం, మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ స్వరూపలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

నల్లబెల్లి : 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో త్రివర్ణ జెండా ఆవిష్కరణ ఉన్నత అధికారులు నిర్వహించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై నగేష్, ఎంపీడీవో కార్యాలయంలో విజయ్ కుమార్ , తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బి రాజేష్, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్నతఅధికారులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామ సర్పంచులు, యువజన సంఘాల అధ్యక్షులు జాతీయ జెండాను ఎగురవేశారు అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, ఇతర మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దామెర : మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం జెండాని ఆవిష్కరించా రు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కళా సుధాకర్, శ్రీలత, రాధాకృష్ణ, పోచయ్య, దామెర శంకర్, నల్ల సుధాకర్, గోవింద్ ప్రేమ్ కుమార్, రాస మల్ల కిరణ్, నల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

సుందర్‌రాజ్‌పేట్‌లో

వరంగల్ డెస్క్ : 75వ గణతంత్ర దినోత్సవాన్ని కాటారం మండలంలోని సుందరాజ్‌పేట్ జెడ్పీఎస్ఎస్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం ఎస్.మహేందర్ రెడ్డి జెండా ఆవిష్కరణ జరిపించారు. పిల్లలు భవిష్యత్తు బాగుండాలని పాఠశాలలోని తెలుగు పండిట్ గజ్జి భాస్కర్ ప్రత్యేక చొరవతో ఎడ్యుకేషన్ టు ఆల్ అనే కాన్సెప్ట్ తో ఫౌండేషన్, స్వచ్ఛంద సేవాసంస్థ ద్వారా మారుమూల ప్రాంతమైన సుందరాజ్ పేట్ పాఠశాలలో పేద విద్యార్థులకు సుమారు రూ.25వేల విలువైన, సామాగ్రి, టీషర్ట్‌లు, షూస్, సాక్స్, ఎగ్జామ్స్ ప్యాడ్స్ ఎర్రగుంట అంబదాస్, వెంకన్న, ఫౌండేషన్ సభ్యులచే పంపిణీ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, సర్పంచ్, కార్యదర్శి, గ్రామ పెద్దలు, యువజన సంఘాల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వికాస్ మాస్టర్ జి హై స్కూల్ లో...

హనుమకొండ చౌరస్తా : గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం వికాస్ మాస్టర్ జి హై స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగం రెడ్డి సుందర్ రాజ్ ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థుల వేషధారణ, నత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కక్కెర్ల నాగరాజు, వీర హనుమాన్, రాము, వాసవి, అనిత, రజిత, గీతా, భోధన, నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండల పరిధిలోని 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు గణతంత్ర దినోత్సవ వేడుకల పురస్కరించుకొని ఊర జాతీయ జెండా రెపరెపలాడింది, గణతంత్ర దినోత్సవ సందర్భంగా దేశ త్యాగధనుల చిత్రపటాలకు పూలమాలలు వేసి వారిని స్మరించుకున్నారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీవో తీగల భారతి, మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఫణి కుమార్, పోలీస్ స్టేషన్లో ఎస్సై పస్తం శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, యువజన సంఘాల నాయకులు జాతీయ జెండా ఎగురవేశారు.

అమరవీరుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

పరకాల : స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే దేశానికి స్వాతంత్రం వచ్చిందని స్వతంత్ర సమరయోధుల వారసుల సంఘం ,వయోవద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రేపాల నరసింహ రాములు అన్నారు. శనివారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక స్వాతంత్ర్య అమరవీరుల స్మారక భవనంలో త్రివర్ణ పతాక జెండాను వయోవద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రేపాల నరసింహ రాములు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధుల వారసులు ముదురుకోల సంపత్ ,మేడిపల్లి విజయ్ ,భోజ శ్రీనివాస్ రెడ్డి, వయోజనుల వృద్ధుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు భూష ప్రభాకర్ రెడ్డి, నాయకులు గుర్రం సదానందం, సుధాకర్, పూజారి సాంబయ్య, రాఘవరెడ్డి , రామన్న, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : ఉడుత గూడెం పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఉడుతగూడెం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుంచుకాల లింగారావు, ఉపాధ్యాయురాలు ప్రతి కంఠం ఉమాదేవి,సర్పంచ్ బరిగెల ఆరోగ్యం, ఉప సర్పంచ్ కిరణ్ కుమార్ గ్రామ కార్యదర్శి పి దీపిక అంగన్వాడి టీచర్ ప్రణీత, ఆయా రాధికచ వార్డు సభ్యులు మమత మహేందర్, ఆశవర్కర్ ఆరోగ్య తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హన్మకొండ : 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ లోని 31వ డివిజన్ న్యూ శాయంపేట కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు జాతీయ జెండాను ఎగురవేశారు . కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో సుమనవాణి జెండా ఎగురవేసి గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో లో కిరణ్ కుమార్ చేతుల మీదగా, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మాధవ్ గౌడ్ చేతుల మీదగా జెండా ఆవిష్కరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మండలం నుండి ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక అయిన మండల పర్యవేక్షకులు వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధి హామీ పథకం నుండి టిఏ ప్రసాద్, ఏఎస్ఓ సుగుణ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, వైస్ ఎంపీపీ రామ సహాయం ఉమారాణి ఉపేందర్ రెడ్డి, ఎంపీటీసీ బోడ పూలు భారతి, మండల పర్యవేక్షకులు వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పథ్విరాజ్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, ఆఫీస్ సభార్డినట్స్ చంద్రమోహన్, రమేష్, సుజాత, కంప్యూటర్ ఆపరేటర్ గుణ శ్రీ తదితర ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

పర్వతగిరి : 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఆయా ప్రభుత్వ,ప్రైవేటు సంస్థలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్, తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ టి వెంకటస్వామి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు, వ్యవసాయ శాఖ కార్యాలయం లో ఏ ఓ ప్రశాంత్ కుమార్, జెడ్పీఎస్ఎస్ హెచ్ఎం రమేష్, స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ చింతపట్ల మాలతి, పిఎసిఎస్‌లో సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, పశు వైద్య శాలలో మండల వైద్యాధికారి డా.వి.నరేష్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రశాంతి, మదర్ థెరిస్సా మండల సమాఖ్య లో ఏ పి ఎం కష్ణమూర్తి, స్థానిక గ్రంథాలయం లైబ్రేరియన్ రామచందర్, మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ శ్రీదేవి,సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్ సమ్మయ్య,అలాగే విశ్వ జెనిత్,విజ్ డం,లయోలా,విజ్ఞాన భారతి విద్యాలయం,శ్రీ సాయి విద్యాలయం,గౌతమి పబ్లిక్ పాఠశాల లో కరస్పాండెంట్ లు హరి కుమార్,దేవేందర్,చంపక వల్లి,సతీష్ కుమార్, వేంకటేశ్వర్లు,సంధ్యారాణి, మండలం లోని ఆయా గ్రామాల్లో నున్న పబ్లిక్,మరియు ప్రైవేట్,యువజన సంఘాల ఆధ్వర్యం లో ఘనంగా జెండా ఆవిష్కరణలు చేశారు.

మార్కెట్ హమాలీలకు బట్టల పంపిణీ

నెక్కొండ : గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకుని నెక్కొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కార్యదర్శి కష్ణమీనన్ రావు మార్కెట్లో పనిచేస్తున్న గుర్తింపు పొందిన 63 మంది హమాలీలకు నూతన డ్రెస్ కోడ్ వస్త్రాలు అందించారు. మార్కెట్లో పనిచేస్తున్న కార్మికులకు డ్రెస్ కోడ్గా ప్రభుత్వం పంపిణీ చేసినట్లు కార్యదర్శి చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ సూపర్వైజర్ జ్యోతి ప్రకాష్, ఏఎంఎస్ పోలేపాక భాస్కర్, మార్కెట్ సిబ్బంది పెండ్యాల శ్రీనివాస్, మహమ్మద్ రహీం, అలువాల యాకయ్య, దడువాయిలు నరసయ్య, విజేందర్, సురేష్, హమాలీ సంఘం నేతలు వెంకన్న, అశోక్, చిన్న వెంకన్న, చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

వేలేరు : మండల కేంద్రం వేలేరు తో పాటు వివిధ గ్రామాలలోని పాఠశాలల్లో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, నలు కూడళ్ల వద్ద, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద 75వ గణతంత్ర దినోత్సవాన్ని జాతీయ జెండాను ఎగురవేసి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం వేలేరులోని తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కోమి, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ లక్ష్మిప్రసన్న, వేలేరు పోలీస్ స్టేషన్లో ఎస్సై డి హరిత, జెడ్ పి హెచ్ ఎస్ వేలేరు లో హెచ్ఎంజి రాజన్న, ఎం పి పి ఎస్ వేలేరులో హెచ్ఎం బి లీలాబాయి, అంబేద్కర్ సెంటర్ల వద్ద ఆయా గ్రామ కమిటీల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. జెడ్ పి హెచ్ ఎస్ వేలేరులో జరిగిన కార్యక్రమంలో రాజరాజేశ్వర పరపతి సంఘం అధ్యక్షులు దండ రామిరెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. మండల కేంద్రం వేలేరులోని శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ఇట్టబోయిన రమేష్ ఆధ్వర్యంలోని సభ్యులు ఎస్ ఏ - 1 పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. కార్యక్రమాలలో జెడ్పిటిసి చాడ సరిత, ఎంపిపి కేసిరెడ్డి సమ్మిరెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాయిత మాధవ రెడ్డి, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు వస్తువులు, ఉపకార వేతనల వితరణ

పర్వతగిరి : మండలంలోని కొంకపాక ఉన్నత పాఠశాల జడ్పీహెచ్ఎస్ లో శుక్రవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో భాగంగా ఎన్ ఆర్ ఐ డాక్టర్ పేరాల పద్మావతి సుధాకర్ రావు దంపతులు రూ.70 వేల విలువ కలిగిన లైబ్రరీ టేబుల్స్, అల్మారా, రాక్, కుర్చీలు, కుట్టు మిషన్, విద్యార్థిని విద్యార్థులకు షఉస్,లైబ్రరీ బుక్స్, రూ.10 వేల నగదు స్కాలర్షిప్స్ బహుకరించారి. వీరు గతంలో కూడా పాఠశాలకు 80 లక్షల రూపాయల విలువ కలిగినటువంటి బిల్డింగ్ నిర్మించడంతోపాటు సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, ఆడిటోరియం సంబంధించినటు వంటి వస్తువులు కూడా పాఠశాలకు అందజేశారు. దీనితో పాటు ప్రతీ సంవత్సరం పాఠశాల విద్యార్థుల వివిధ అవసరాల కొరకు ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని సర్పంచ్ వర్కాల రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో ప్రథమ పౌరులు వర్కాల రమేష్, హెచ్ఎం ఎ.బిక్షపతి, ఎస్ఎంసి చైర్మన్ సూర్న లింగయ్య తదితరులు పాల్గొని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వెనిశెట్టి కష్ణ మూర్తి వ్యవహరించారు.అనంతరం సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విశ్వ నాధ శర్మ,వెంకటరామనరసయ్య,కోతుల కుమారస్వామి, విశ్వనాథం, వెంకటేశ్వర్లు, సతీష్ కుమార్, రవీణ,లలిత, మమత మరియు కనుకమ్మ తదితరులు పాల్గొన్నారు.

దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలి

హసన్‌పర్తి : భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పాలని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్ యువతకు సూచించారు. మండల కేంద్రం హసన్ పర్తి పెద్ద చెరువు కట్టపై హసన్ పర్తి వాకర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అధ్యక్షుడు ఆకుతోట రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో కందుకూరి సంజీవ్ మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం చాలా గొప్పదని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరచిన ఆర్టికల్స్ ప్రకారం పరిపాలన కొనసాగుతుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రాజ్యాంగంలో మార్పులు చేసుకుంటూ ప్రజలకు సౌకర్యవంతమైన పాలనను అందించేందుకు పాలకులు చేస్తున్న కషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి వాకర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు పావుషెట్టి వెంకటేశం, డిప్యూటీ గవర్నర్ మారపల్లి రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి అరెల్లి వెంకటస్వామి, కోశాధికారి కోడెల మురళి, ముఖ్య సలహాదారులు రెబెల్లి ప్రకాష్, మోడెమ్ అనిల్, వాకర్ అసోసియేషన్ సభ్యులు వెంకటరెడ్డి, సతీష్, సాంబయ్య, రాంరాజు, చంద్రమౌళి, బరుపటి జగదీశ్వర్, పోతరాజు ప్రభాకర్, చంద్రమౌళి, సదానందం, అరెళ్ళి కుమారస్వామి, బుచ్చిరెడ్డి, రవి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ నిట్‌లో...

కాజీపేట : 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కాజీపేట పరిధిలో వేడుకలు ఘనంగా నిర్వహించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకలను అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఎదుట నిర్వహించగా ముఖ్యఅతిథిగా నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు, అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు, ఈ కార్యక్రమంలో నిట్ అధ్యాపక బందం విద్యార్థులు పాల్గొన్నారు. కాజీపేటలో 63 వ డివిజన్ విష్ణుపురిలో గణతంత్ర దినోత్సవన్ని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించగా కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు ఆరూరి సాంబయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కషితో రాజ్యాంగం అమలు జరిగిందని ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలన్నారు.

ఈ కార్యక్రమంలో బొడ్డు సదానందం, గొర్రె సంజీవ, బొడ్డు కనకయ్య, సారయ్య సమ్మయ్య, ప్రకాష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కలమల మహేందర్ ఆధ్వర్యంలో కాజీపేట బాపూజీ నగర్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంట్ అధ్యక్షులు అర్షనపల్లి విద్యా సాగర్ రావు పాల్గొని మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం జాతీయ జెండా ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా విద్యా సాగర్ రావు మాట్లాడుతూ ప్రజాస్వామిక పాలన ద్వారానే రాజ్యాంగం ఆశించిన లక్ష్యాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతాయని స్వేచ్ఛా, స్వాతంత్ర్యం, సౌభ్రాతత్వంతో పాటు అందరికీ న్యాయం అందాలనే భారత రాజ్యాంగ స్ఫూర్తి ఇప్పటికీ, ఎప్పటికీ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు, ఈ కార్యక్రమం లో బర్ల యాకూబ్, కలమల సరస్వతి, మహేందర్, జావాజీ నరేందర్, ధనరాజ్,సుబ్బారావు, శివ, బాబు,వేణు మాధవ్, అంకిత ,రవళి, లక్ష్మి, రహీం, పాష, నయీం, తదితరులు పాల్గొన్నారు.















అల్లం బాల కిషోర్‌రెడ్డి సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే రేవూరి

నవతెలంగాణ-గీసుగొండ



మండలంలో మొగిలిచెర్ల శివారులో నేతాజీ సర్వీస్ టీమ్ ఆధ్వర్యంబలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి నగదు బహుమతితో పాటు షీల్డ్ లను అందజేశారు. అనంతరం గీసుగొండ నరసింహస్వామి దర్శనం చేసుకున్నారు. అదేవిధంగా దస్రుతండాలోని హేళ్లోహిం స్కూల్ లో అల్లం కిషోర్ రెడ్డి సౌజన్యంతో దుప్పట్లు ప్రదానం చేశారు. మనుగొండ లోని రజకుల స్మశాన వాటిక దారికి బ్రిడ్జ్ నిర్మాణ పనుల కోసం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఓటమి గెలుపుకు నాంది అని అన్నారు. సామాజిక సేవలో ముందుంటు యువతకు అండగా ఉంటూ వారిని ప్రోత్సహిస్తున్న అల్లం బాల కిశోర్ రెడ్డి సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అల్లం మర్రెడ్డి, ఎంపీపీ బీమాగాని సౌజన్య, జిల్లా నాయకులు చాడ కోమురారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మలపల్లి శ్రీనివాస్, కూసం రమేష్, యూత్ అధ్యక్షులు ఆకుల రుద్ర ప్రసాద్, కొమ్ము శ్రీకాంత్, సుభాష్, మాదాసి రాంబాబు, కందికొండ రాజు,రాజు, చాపర్తి కనకయ్య, కునమల్ల అనిల్,పాల్గొన్నారు.

జిల్లాస్థాయిలో ఉత్తమ గుర్తింపు పొందిన ఉద్యోగులు



నవతెలంగాణ-వరంగల్

భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవా రం ఉత్తమ సేవలు అందించిన బల్దియా కు చెంది న అధికారులు సిబ్బందికి హన్మకొండ, వరంగల్ జిల్లా కేంద్రాల్లో నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిధుల చేతుల మీదుగా ప్రశంసపత్రాలు అంద జేశారు.హన్మకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా చేతుల మీదుగా అడిషనల్ కమిషనర్ అనిసూర్ రషీద్, ఉప కమిషనర్ రవీందర్, ఈ ఈ రాజయ్య సంజయ్ కుమార్, డీఈలు రవికుమార్, సీఎం హెచ్ ఓ రాజేష్, డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ శంకర్ లింగం, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ వెంకన్న, ఇంజనీర్ కార్తీక్ రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ రాజ్ కుమార్, లకు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. అదేవి ధంగా వరంగల్ జీడబ్ల్యూఎంసీ ఉప కమిషనర్ కష్ణారెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ ప్రకాష్ రెడ్డి, ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఐటీ మేనేజర్ రమేష్, టౌన్ ప్లానింగ్ అధికారి అవినాష్, ఏఈలు సరిత, కష్ణమూర్తి, చీఫ్ హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్, లకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య,అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాఖేడ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు.

జెసిఐ ఇండియా ఉపాధ్యక్షులు రమేష్ దడిగలకు సన్మానం



మట్టెవాడ : 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కరీమాబాదులోని కివి పాఠశాల ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో 2024 సంవత్సరానికి తాతీయ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కరీమాబాద్ ప్రాంతవాసి దడిగల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, పాఠశాల డైరెక్టర్ ఆశీర్వదిని, జెసిఐ వరంగల్ కాకతీయ ప్రెసిడెంట్ రాజేందర్ కొలగని, జోన్ ఆఫీసర్ నార్లపురం రాజు, కోశాధికారి శివ,లు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు అందుకున్న ఏఈఓ రజా

శాయంపేట : మండలంలోని ప్రగతిసింగారం క్లస్టర్ ఏఈఓ ఆహమ్మద్ రజా ఉత్తమ ఉద్యోగి పురస్కానాన్ని అందుకున్నారు. హనుమకొండలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శుక్రవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్త, మహేందర్ జి, ట్రేని కలెక్టర్ శ్రద్ధ శుక్ల, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ చేతుల మీదుగా ఏఈఓ రజా ఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. స్థానిక సర్పంచ్ పోతు సుమలత రమణారెడ్డి, రైతులు, ఏఈఓ రజాను గ్రామపంచాయతీ కార్యాలయంలో



శాలువాతో సత్కరించారు. పెద్దకొడపాక ఫీల్డ్ అసిస్టెంట్ కోగీల బిక్షపతి ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ అవార్డును అందుకున్నారు. బిక్షపతిని ఏపీవో కీర్తి అనిత, స్థానిక సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, ఈజీఎస్ సిబ్బంది అభినందించారు.

ఉత్తమ సామాజిక సేవ అవార్డు అందుకున్న అమ్మ అశోక్



మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన అమ్మ అశోక్ ఉత్తమ సామాజిక సేవ అవార్డును అందుకున్నారు. అశోక్ ఇప్పటికీ 38 సార్లు రక్త దానం చేయటం, రోడ్డు వెంట తిరిగే అబాగ్యులకు భోజనం సదుపాయాలు కల్పించటం, సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొని అందరి ఆదరాభిమానాలు చురగొనడంతో అధికారులు గుర్తించి ఉత్తమ సామాజిక సేవ అవార్డుకు ఎంపిక చేశారు. హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శుక్రవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్త, మహేందర్ జి, ట్రేని కలెక్టర్ శ్రద్ధ శుక్ల ఉత్తమ సామాజిక సేవా ప్రశంసా పత్రాన్ని అమ్మ అశోక్ కు అందించారు.

మండల అధికారులకు ఉత్తమ అవార్డులు

ఆత్మకూర్ : మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులకు ఉత్తమ సేవలకు గాను అవార్డులు దక్కాయి. ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ వీధులు నిర్వహిస్తున్న ఎస్సై ప్రసాద్, కానిస్టేబుల్ బట్టు రమేష్, పంచాయతీ విభాగంలో ఉత్తమ సేవలు అందించిన ఎంపీ ఓ చేతన్ కుమార్ రెడ్డికి ప్రశంసా పత్రం,



రెవెన్యూ శాఖలో సేవలందించిన సీనియర్ అసిస్టెంట్ మల్లయ్య కు గాను ఉత్తమ సేవా అవార్డు దక్కింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉద్యోగులకు, అధికారులకు పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, సీపీ అంబర్ కిషోర్ ఝూ, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్నారు.

ఉత్తమ సేవలకు దక్కిన గౌరవం

భీమదేవరపల్లి : మండలంలోని ముగ్గురు పోలీసు సిబ్బందికి ఉత్తమ సేవలకు అరుదైన గౌరవం దక్కింది వంగర ఎస్ఐ నీలోజ్ వెంకటేశ్వర్లు ఉత్తమ అధికారిగా ముల్కనూర్ కానిస్టేబుల్ ముక్కెర తిరుపతి ఉత్కృష్ట సేవా పథకం ముల్కనూర్ హెూంగార్డ్ రమకు ఉత్తమ మహిళా హెూంగార్డుగా వరంగల్ పోలీస్ కమిష



నర్ అంబర్ కిషోర్ జ చేతుల మీదుగా సేవా పథకాలు అందుకున్నారు ముగ్గురు పోలీసు సిబ్బందికి సేవా పతకాలు రావడంపట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఉత్తమ ఉద్యోగి ఆర్ఐ నరేందర్ కు కాంగ్రెస్ సన్మానం

నెక్కొండ : మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న హంసనరేందర్ ఉత్తమ ఉద్యోగి అవార్డు ఎంపికైన సందర్భంగా ఆర్ఐ ని టిపిసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి తహసీల్దార్ రాజ్ కుమార్ కలిసి సన్మానించ్చారు. రెవెన్యూ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల అనంతరం ఆర్ఐని శాలువాతో



రంజిత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులుగా ఆర్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు





గణతంత్ర దినోత్సవ పురస్కరించుకుని ప్రకటించిన ఉత్తమ ఉద్యోగుల్లో నెక్కొండ నుంచి ముగ్గురు ఉద్యోగులు ఎంపికయ్యారు. రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్, నెక్కొండ పోలీస్స్టేషన్లో పనిచేస్తున్న ఇద్దరు కానిస్టేబుల్ పూర్ణచందర్, యాకమ్మలు ఎంపికై జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఉత్తమ ఉద్యోగులు ఎంపికైన నరేందర్ను తహసీల్దార్ రాజకుమార్, డిటి రవి, రెవెన్యూ సిబ్బంది అభినందించారు. ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంస పత్రాలు అందుకున్న ఇద్దరు కానిస్టేబుల్లను సీఐ హతిరామ్, ఎస్ఐ జానీ పాషా,తోటి సిబ్బంది అభినందించారు.